పేజీలు :12
వేల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 147 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 28-8-2026 పేజీలు 12 వేల 5/-

# తుమ్మిడిహెట్టిపై 1న ఢిల్లీలో కీలక భేటీ

**నేడు ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష**

**అధికారులకు దిశానిర్దేశం చేయనున్న సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 27 మీడియా టుడే**
తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్రాష్ట్ర అంశాలపై సెప్టెంబరు 1న ఢిల్లీలో కీలక సమావేశం జరగనుంది. కేంద్ర జల వనరుల సంఘం(సీడబ్ల్యూసీ) చైర్మన్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సేవా భవన్‌లో జరిగే సమావేశంలో తెలంగాణ, మహారాష్ట్ర జలవనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిరంతర ప్రయత్నాల నేపథ్యంలోనే సీడబ్ల్యూసీ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. మహారాష్ట్ర గతంలో అంగీకరించిన 148 మీటర్ల ఎత్తుకు బదులుగా 150 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టును నిర్మించేందుకు తెలంగాణ ప్రయత్నిస్తున్న విషయం విదితమే. 148 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ కడితే... మళ్లీ పంపింగ్ చేసుకోవాల్సి ఉంటుందని, 150 మీటర్ల ఎత్తుతో అయితేనే గ్రావిటీ ద్వారా నీటిని తరలించవచ్చని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం వివరించింది. కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన కేంద్రం(సీడబ్ల్యూపీఆర్ఎస్) అధ్యయనాల ప్రకారం 150 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ కట్టినా.. అదనపు ముంపు పరిమితంగానే ఉంటుందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లింది. కీలక ప్రాజెక్టును త్వరగా కార్యరూపంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్రం, మహారాష్ట్రతో రాష్ట్ర ప్రభుత్వం వరుసగా సంప్రదింపులు జరుపుతోంది. దాని ఫలితంగానే సెప్టెంబరు 1న కీలక సమావేశం ఢిల్లీలో జరగనుంది. ఈ నేపథ్యంలో తుమ్మిడిహెట్టి బ్యారేజీపై శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహించనున్నారు. నీటి లభ్యతతోపాటు ఇతరత్రా అంశాలపై సమీక్షించి, ఢిల్లీలో జరిగే సమావేశంలో అనుసరించాల్సిన విధానంపై అధికారులకు దిశానిర్దేశనం చేయనున్నారు. అలాగే, కృష్ణా ట్రైబ్యునల్‌లో అనుసరించాల్సిన అంశాలపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్‌తోపాటు న్యాయవాదులతో సీఎం సమావేశం కానున్నారు.

## భారత్ భేష్!

**ప్రభుత్వ పరపతి రేటింగ్‌ను యథాతథంగా కొనసాగించిన ఎస్ అండ్ పీ**

**క్రియాశీల, శరవేగ ఆర్థిక వ్యవస్థ అని కితాబు**

**ఈ ఆర్థిక సంవత్సరానికి 6.6%వృద్ధి అంచనా**



**న్యూఢిల్లీ, ఆగస్టు 27 :మీడియా టుడే**
భారత్‌కు స్థిర వైఖరితో కూడిన 'బీబీబీ' రేటింగ్‌ను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ గురువారం వెల్లడించింది. పెట్టుబడులకు సానుకూలమైన పరపతి రేటింగ్ ఇది. భారత్ స్పష్టమైన, స్థిరమైన, సానుకూల విధానాలతో కూడిన క్రియాశీల, శరవేగ ఆర్థిక వ్యవస్థ అని ఈ సందర్భంగా పేర్కొంది. అయితే, అధిక ఇంధన ధరలతో పాటు ఎల్‌నినో కారణంగా వ్యవసాయ రంగానికి ఎదురవుతున్న సవాళ్ల కారణంగా ఈ ఏడాది భారత జీడీపీ వృద్ధి కాస్త మందగించవచ్చని ఈ అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ అభిప్రాయపడింది. అయినప్పటికీ, దేశ ఆర్థిక మూలాలు పటిష్ఠంగా ఉండనున్నాయని.. వచ్చే 2-3 ఏళ్లు బలమైన వృద్ధికి మద్దతివ్వనున్నాయని అంటోంది. ఎస్ అండ్ పీ 18 ఏళ్ల తర్వాత భారత పరపతి రేటింగ్‌ను సవరించింది. 2025 ఆగస్టులో బీబీబీ మైనస్ నుంచి బీబీబీకి మెరుగుపరిచింది. కాగా, బలమైన ఆర్థిక వృద్ధి నేపథ్యంలో భారత్‌కు స్థిర వైఖరితో కూడిన 'బీబీబీ మైనస్' పరపతి రేటింగ్‌ను కొనసాగిస్తున్నట్లు మరో రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ ఈ నెల ఆరంభంలో ప్రకటించింది.

## అనుబంధాల వేడుక.. నేడు రక్షాబంధన్..

**మార్కెట్‌లో రాఖీలు, స్వీట్ల కొనుగోళ్ల సందడి**




**హైదరాబాద్, ఆగస్టు 27 :మీడియా టుడే**
అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ. నేడు రక్షాబంధన్ సందర్భంగా ఆడపడుచులు తమ సోదరులకు రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకుంటారు. ఈ వేడుక సందర్భంగా మార్కెట్లో రాఖీల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వివిధ రకాల రాఖీలు ప్రత్యేకాకర్షణగా నిలుస్తున్నాయి. రాఖీలతోపాటు స్వీట్ల దుకాణాలకు కూడా గిరాకీ పెరిగింది.

## మళ్లీ తెరపైకి పునర్విభజన!

**న్యూఢిల్లీ, ఆగస్టు 27: మీడియా టుడే**
నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా రిజర్వేషన్ల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఇటీవల ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను ప్రభుత్వం ఇంకా అధికారికంగా ముగించకపోవడం (ప్రోరోగ్ చేయకపోవడం) వెనుక పెద్ద వ్యూహమే ఉందనే చర్చ నడుస్తోంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు తాజాగా చేసిన వ్యాఖ్యలు ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చాయి. మరోవైపు, డీలిమిటేషన్‌పై ప్రభుత్వానికి ఉన్న ప్రణాళిలను ప్రతిపక్షాలతో పంచుకోవాలని, మరో 25 ఏళ్లపాటు లోక్‌సభ సీట్లను పెంచవద్దని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే గురువారం ఒక లేఖ రాశారు. తృణమూల్ కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఆమ్ ఆద్మీ పార్టీలలో జరిగిన వరుస ఫిరాయింపుల నేపథ్యంలో, వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లును తిరిగి ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తుందని ఊహాగానాలు వచ్చాయి.



ప్రతిరోజు రేయి పగలు వికసిస్తున్న జిహెచ్ఎంసి విద్యుత్ దీపాలు పట్టించుకునే జిహెచ్ఎంసి అధికారులే కరువాయన ఉప్పల్ నాచారం రాఘవేంద్ర నగర్ కాలనీ శివా నర్సింగ్ హోమ్ ఆస్పత్రి వెనక వీధి లో వెలుగుతున్న కాంతులు ఇవి...

# వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన పార్టీకి మళ్లీ అధికారమా?

**అధికారం తమదేనంటున్నా క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ పరిస్థితి వేరు**

**ఆంధ్రుల చేతిలో బందీగా సీఎం రేవంత్ రెడ్డి**

**తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత**




**హైదరాబాద్, ఆగస్టు 27 మీడియా టుడే**
అధికారంలో ఉన్నప్పుడు పెద్ద ఎత్తున వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ అధికారమిస్తే అవినీతి ఏ స్థాయిలో ఉంటుందో ప్రజలే ఆలోచించుకోవాలని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నేరాలను వ్యవస్థీకృతంగా చేసిన బీఆర్ఎ?సకు మళ్లీ అవకాశం ఇద్దామా? అని ప్రశ్నించారు. తామే అధికారంలోకి వస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితులు లేవని అన్నారు. ఈ మేరకు టీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ ఆంధ్రా దోస్తులు, వ్యాపారుల కోసం ప్రశ్నించడం లేదని కవిత ఆరోపించారు. నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడంలో అధికార కాంగ్రెస్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే బలంగా పోరాడాల్సిన ప్రతిపక్ష బీఆర్ఎస్ నామమాత్రంగా వ్యవహరిస్తూ తన బాధ్యతను విస్మరిస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ చాలా విషయాల్లో ప్రజలను ఇప్పటికీ మోసం చేస్తూనే ఉన్నాయని, అలాంటి పార్టీలకు వచ్చే ఎన్నికల్లో అవకాశం ఇవ్వకూడదని ప్రజలను కవిత కోరారు. టీఆర్ఎస్ పార్టీకి అవకాశమిస్తే రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేటీఆర్ రియల్ ఎస్టేట్, హరీశ్‌రావు పాల వ్యాపారాలతో రూ.వేల కోట్లు గడించారని ఆరోపించారు.

**ఆంధ్రావారి చేతిలో రేవంత్ బందీ....!**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రుల చేతిలో బందీ అయ్యారని, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్‌గా పనిచేస్తున్నారని కవిత ఆరోపించారు. ఇప్పటికీ కాంట్రాక్టులన్నీ ఆంధ్రావారికే ఇస్తున్నారని విమర్శించారు. రెడ్‌కో చైర్మన్, సీఎంవో కీలక విభాగాల్లో, అటు విద్యుత్, ఇరిగేషన్ శాఖల్లో ఆంధ్రా పెత్తనమే ఉందని ఆరోపించారు. బ్రాహ్మణ పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఆంధ్రా వారిని నియమించారని, అటు యాదగిరిగుట్ట బోర్డు మెంబర్లలో ఆంధ్రా సినీ హీరో భార్యకు పదవి కట్టబెట్టారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో నిర్మించిన గుడిలో ఆంధ్రావాళ్లకు పెత్తనం ఎలా ఇస్తారని నిలదీశారు. ఇటీవల సీఎం అమెరికా టూర్‌కు కేంద్రం అనుమతి ఇవ్వకపోతే ఆయనకు తెలంగాణ గుర్తుకు వచ్చిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే బ్రాహ్మణ పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్లుగా తెలంగాణ వారిని నియమించాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన

**జీవో నంబర్ 97ను రద్దు చేయాలి**

**తెలంగాణలో విద్యా విధ్వంసంపై రాహుల్ గాంధీ నోరు విప్పాలి**

**బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు**

**రామంతాపూర్ పాలిటెక్నిక్ కాలేజీలో**

**దీక్షా శిబిరానికి వెళుతుండగా హౌస్ అరెస్ట్**



**తార్నాక, ఆగస్టు 27 మీడియా టుడే**
రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన కొనసాగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. సమస్యలపై గళమెత్తే ప్రతిపక్షాలు, విద్యార్థులపై పోలీసు నిర్బంధాలను ప్రయోగిస్తోందని విమర్శించారు. రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల దీక్షకు మద్దతు తెలిపేందుకు బయలు దేరుతున్న రాంచందర్‌రావును ఓయూ పోలీసులు తార్నాకలోని ఆయన నివాసంలో గృహ నిర్బంధం చేశారు. దాంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. వారిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్.. రాంచందర్‌రావు నివాసానికి చేరుకుని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ తనను గృహ నిర్బంధం చేయడం ప్రభుత్వ పిరికితనానికి పరాకాష్ఠ అని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుప్పకూలిపోయిందన్నారు. ప్రభుత్వం జీవో 97తో పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని, ఈసెట్‌ను రద్దు చేసే కుట్ర జరుగుతోందన్నారు. శక్తి స్కీమ్ పేరుతో వింత ప్రయోగాలు చేస్తూ, పాలిటెక్నిక్ విద్యార్థుల చదువును అవమానిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షి?పలు సక్రమంగా ఇవ్వకుండా వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తిరుగుతూ డ్రామాలు ఆడడం మానేసి, తెలంగాణలో విద్యా విధ్వంసంపై నోరు విప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులు సాధించేవరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

**కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి: ఈటల**
కాంగ్రెస్ పాలనపై రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ఈ ప్రభుత్వం ఎప్పుడు కూలుతుందా అని ఎదురుచూస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. 1965లో ఏర్పడిన కాలనీలు, అక్కడ కట్టిన అపార్ట్‌మెంట్లను ఇవాళ 22ఏ జాబితాలో చేర్చారన్నారు. దీంతో తమ పిల్లల విదేశీ చదువులు, ఆడపిల్లల పెళ్లిళ్లకు బ్యాంకు రుణాల కోసం వెళ్తే.. 'మీ ఆస్తి 22ఏ కింద ఉంద'ని చెబుతున్నారని ఆయా కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## అసెంబ్లీని స్తంభింపజేస్తాం

**పాలిటెక్నిక్ విద్యార్థుల తరపున పోరాడతాం**

**ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్‌రావు విమర్శ**

**పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతిచ్చేందుకు వరంగల్ వెళ్లిన హరీశ్ రావు అరెస్టు.. ఉద్రిక్తత**



**వరంగల్, ఆగస్టు 27 మీడియా టుడే**
రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యుత్ ఉద్యోగులు, రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి వచ్చే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యార్థులపై ఇటీవల జరిగిన లాఠీచార్జిపై ఇంకా విచారణ జరపలేదని, దీనికి డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీ పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని, పాలిటెక్నిక్ విద్యార్థుల తరపున అసెంబ్లీని స్థంభింపజేస్తామని చెప్పారు. పాలిటెక్నిక్ విద్యను స్కిల్స్ వర్సిటీలో కలిపేందుకు తెచ్చిన జీవో నంబర్ 97ను అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యేలోపు రద్దు చేయాలన్నారు. గురువారం వరంగల్ పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వచ్చిన హరీశ్‌రావును హనుమకొండలో పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులను వాహనంలో సుబేదారి స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించారు. బీఆర్ఎస్, టీఆర్వి?సవీ నేతలు అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం, ఉద్రిక్తత నెలకొంది. దీంతో హరీశ్‌రావు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాలినడకన స్టేషన్‌కు చేరుకున్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఆయన్ను, నాయకులను వెంటనే విడుదల చేయాలంటూ గంటపాటు పోలీసు స్టేషన్ ఎదుట బైఠాయించారు. విడుదలై మీడియాతో మాట్లాడిన తర్వాత హరీశ్‌రావును పోలీసు వాహనంలో పంపించారు. దీనికి ముందు సైబరాబాద్ పోలీసులు ఆయనను హైదరాబాద్‌లోని కోకాపేటలో గృహ నిర్బంధం చేశారు.

## నేపాల్‌లో చిక్కుకున్న 23 మంది తెలంగాణవాసులు

**డీఆర్‌డీవో మాజీ చైర్మన్ సతీశ్‌రెడ్డి సురక్షితం**



**న్యూఢిల్లీ, ఆగస్టు 27 : మీడియా టుడే**
నేపాల్ జల విలయం నేపథ్యంలో ఇప్పటివరకు తెలంగాణకు చెందిన 23 మంది అక్కడ చిక్కుకుపోయినట్టు గుర్తించారు. అందులో స్థానికులతోపాటు రాష్ట్రానికి చెందిన ఎన్నారైలు కూడా ఉన్నారు. ఢిల్లీలోని తెలంగాణభవన్ హెల్ప్‌లైన్, సమన్వయ కేంద్రం, హైదరాబాద్‌లోని సచివాలయం హెల్ప్‌లైన్‌లకు బాధితుల కుటుంబాల నుంచి సుమారు 80వరకు కాల్స్ వచ్చాయని అధికారులు తెలిపారు. ప్రాథమిక పరిశీలన అనంతరం 23 మంది తెలంగాణవారు నేపాల్ వెళ్లి చిక్కుకున్నట్టు గుర్తించామని.. అందులో ఆరుగురు స్థానికులుకాగా, మరో 17 మంది తెలంగాణ మూలాలున్న ఎన్నారైలు అని వెల్లడించారు. వారిలో చాలా మంది ఘటన సమయంలో నేపాల్ - టిబెట్ మధ్య ప్రాంతంలో ప్రయాణిస్తున్నవారేనని.. అక్కడి రసువా, రసువాగఢి, గ్యిరోంగ్ ప్రాంతాల నుంచి వారు చివరిసారిగా సంప్రదించారని తెలిపారు. మానస సరోవర్ యాత్రకు వెళ్లిన రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి సురక్షితంగా ఉన్నట్టు నిర్ధారణ అయింది. ఇక నేపాల్‌లో తాము క్షేమంగానే ఉన్నామని, విపత్తు సంభవించే సమయానికి తాము అక్కడి నుంచి మరో ప్రాంతానికి వెళ్లామని డీఆర్‌డీవో మాజీ చైర్మన్ సతీశ్‌రెడ్డితో కూడిన బృందం తెలిపింది. ఈ మేరకు గురువారం వీడియోను విడుదల చేసింది.

## చక్కెర కొనుగోళ్లపై పరిమితులు

**బ్రాండ్‌ను బట్టి కిలో నుంచి**

**గరిష్ఠంగా ఐదు కిలోల వరకే కొనుగోలు చేసే వీలు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 27: మీడియా టుడే**
పంచదార సరఫరా తగ్గిపోవడంతో డీమార్ట్ లాంటి రీటైలర్స్, బిగ్‌బాస్కెట్, బ్లింకిట్, స్విగ్గీ, ఇన్‌స్టామార్ట్ వంటి క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు.. చక్కెర కొనుగోళ్లపై పరిమితులు విధించడం మొదలుపెట్టాయి. గిరాకీకి తగ్గ సరఫరా లేకపోవడంతో గడిచిన రెండు నెలల వ్యవధిలోనే పంచదార ధరలు 40 శాతానికిపైగా పెరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దానికి తోడు.. కొనుగోళ్లకే పరిమితులు విధించడం గమనార్హం.

# నకిలీ వైద్యుల ఉచ్చులో పడకండి అప్రమత్తంగా ఉండండి

## హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఐపిఎస్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 27:**

వైద్యం పేరిట అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యుల పట్ల ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సజ్జనార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కట్టుబడిన హైదరాబాద్ పోలీసులు ఇప్పటికే కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపుతున్నారు అని అన్నారు. తాజాగా నగరంలో ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న నకిలీ వైద్యులపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగింది. 12 మంది నకిలీ వైద్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకున్నాం.ఎలాంటి విద్యార్హతలూ, కనీస వైద్య పరిజ్ఞానం లేని వీరు అసలైన వైద్యుల తరహాలోనే నటిస్తూ రోగులకు యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, బీపీ, మధుమేహం మందులతో పాటు విచక్షణారహితంగా ఇంజెక్షన్లు, సెలైన్లు ఎక్కిస్తూ ఆరోగ్యాన్ని తీవ్ర ప్రమాదంలోకి నెడుతున్నారు. అవగాహనా రాహిత్యంతో రోజుల తరబడి మందులు వాడాలని సూచించడంతో ప్రజల ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి.ఇలాంటి మోసగాళ్లపై మా నిఘా, కఠిన చర్యలు కొనసాగుతుండగా.. ప్రజలు కూడా చికిత్స కోసం వెళ్లే ముందు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలి.తాము వెళ్లే క్లినిక్‌లు, ఆసుపత్రుల రిసెప్షన్ వద్ద జిల్లా వైద్యారోగ్య శాఖ (ఐవీఎూ) జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను ప్రముఖంగా ప్రదర్శించారో లేదో గమనించాలి. అలాగే వైద్యుల బోర్డులపై పేరు, విద్యార్హతలతో పాటు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (ట్రావీజ) కేటాయించిన రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా ఉండాలి. వైద్యుల వివరాలపై ఏమాత్రం సందేహం కలిగినా వెంటనే శీఅశ్రీఱఅవ్ఎఎ.ఱఅ వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఱశీఖ్‌శీతీ ూముతీఎష్ట్రలో పేరు లేదా రిజిస్ట్రేషన్ నంబర్ నమోదు చేసి వారి వివరాలను సరిచూసుకోవచ్చు. అక్కడ వివరాలు కనిపించకపోతే వారు నకిలీలని గుర్తించాలి.చికిత్స విధానం లేదా సిబ్బంది ప్రవర్తనపై ఏమాత్రం అనుమానం వచ్చినా తక్షణం అర్హత గల ఇతర నిపుణులైన వైద్యుల వద్ద రెండో అభిప్రాయం (ూవషశీఅ ూజూఱఅఱశీఅ) తీసుకోవాలి. ఎక్కడైనా నకిలీ వైద్యులు చలామణి అవుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే ఆలస్యం చేయకుండా డయల్ 112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేసి అమాయకుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నాను అని అన్నారు.

# మహమ్మద్ గౌస్‌పల్లిలో రూ.45 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

**గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు -పలు కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం**

**పనులను ప్రారంభించిన సర్పంచ్ పసుల కార్తీక్**

**నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు**



**జేడీ మల్లంపల్లి ఆగష్టు 28 ( మీడియా టుడే)**

జేడీ మల్లంపల్లి మండలం మహమ్మద్ గౌస్‌పల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు వేగం పుంజుకుంది. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ రూ.45 లక్షల భారీ వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం గ్రామ సర్పంచ్ పసుల కార్తీక్ శ్రీకారం చుట్టారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పలు కాలనీల్లో ప్రజలకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

**మంత్రి సీతక్క చొరవతో నిధుల మంజూరు**

మహమ్మద్ గౌస్‌పల్లి గ్రామ అభివృద్ధిపై రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని సర్పంచ్ పసుల కార్తీక్ తెలిపారు. గ్రామంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.45 లక్షల నిధులు మంజూరు చేయడంలో మంత్రి సీతక్క చొరవ ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామ అవసరాలను గుర్తించి నిధులు కేటాయించిన మంత్రి సీతక్కకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగేలా చర్యలు**

గ్రామంలోని పలు కాలనీల్లో సరైన రహదారులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్లు బురదమయంగా మారడంతో ప్రజలు, వృద్ధులు, విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉండేదన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయితే ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగడంతో పాటు గ్రామంలోని అంతర్గత రహదారులు మెరుగుపడతాయని చెప్పారు.

**మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం**

గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పసుల కార్తీక్ తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై దృష్టి సారిస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

**అభివృద్ధి పనులతో ప్రజల్లో హర్షం**

రూ.45 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో మహమ్మద్ గౌస్‌పల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న రహదారి సమస్యలకు పరిష్కారం లభించనుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించిన మంత్రి సీతక్కకు, పనులను ముందుకు తీసుకెళ్తున్న సర్పంచ్ పసుల కార్తీక్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు మేకల ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముంజల కుమార్ స్వామి, ఉపసర్పంచ్ చింతనిప్పుల రఘు, వార్డు సభ్యులు గాజుల సునీత, మంద రవి, కనుకం రవి, రజినీకార్ రెడ్డి, రొట్టె రమేష్, రాజు, రవీందర్, మహేందర్, బాలకృష్ణతో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వృక్షానికి "రాఖీ" రక్ష - ప్రకృతిని కాపాడే బాధ్యత మనందరిది

**మంచినీళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా రాఖీ వేడుకలు**

**మొక్కలకు రాఖీలు కట్టి సంరక్షణ బాధ్యతలు స్వీకరించిన విద్యార్థులు**

**"చెట్టును కాపాడితే.. చెట్టు మనల్ని కాపాడుతుంది"**



**జెడి మల్లంపల్లి ఆగస్టు 28 ( మీడియా టుడే )**

మల్లంపల్లి మండలం మంచినీళ్లపల్లి గ్రామంలో రాఖీ పండుగను పురస్కరించుకుని ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, రక్షణకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ఈసారి ప్రకృతి పరిరక్షణకు, పర్యావరణ బాధ్యతకు ప్రతీకగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా పూలతో తయారు చేసిన రాఖీలను తీసుకువచ్చి ఒకరికొకరు కట్టుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు రాఖీ పండుగ విశిష్టతను, సోదరుడు--సోదరి మధ్య ఉండే ప్రేమ, ఆప్యాయత, రక్షణ భావనలను విద్యార్థులకు వివరించారు.

**వృక్షాలకు రాఖీలు.. ప్రకృతికి రక్ష**

సోదర--సోదరీమణుల మధ్య రక్షణ భావనను ప్రకృతికి అన్వయిస్తూ పాఠశాల ఆవరణలోని మొక్కలు, వృక్షాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు రాఖీలు కట్టారు. "వృక్షానికి రాఖీ -- ప్రకృతికి రక్ష" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పించారు.

చెట్లు మనకు స్వచ్ఛమైన గాలి, నీడ, ఆహారం అందించడంతో పాటు వర్షపాతం, పర్యావరణ సమతుల్యతకు ఎంతో కీలకంగా నిలుస్తున్నాయని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. మనిషి జీవనానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా వృక్షాలు అందిస్తున్న సేవలను గుర్తించి వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

**"వృక్షాలను తోబుట్టువులుగా భావించి కాపాడాలి"**

పాఠశాల ప్రధానోపాధ్యాయులు దిలీప్ మాట్లాడుతూ రాఖీ అనేది కేవలం సోదర--సోదరీమణుల మధ్య రక్షణకు చిహ్నం మాత్రమే కాదన్నారు. మన చుట్టూ ఉన్న ప్రకృతి, మొక్కలు, వృక్షాలను కూడా రక్షించాలనే బాధ్యతను గుర్తుచేసే పండుగగా రాఖీని మలచుకోవాలని సూచించారు."మానవ జీవితంలో వృక్షాలు కూడా తోబుట్టువుల వంటివే. మనకు నిరంతరం సేవ చేస్తున్న వృక్షాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఆయన అన్నారు.

**ప్రతి విద్యార్థికి ఒక మొక్క బాధ్యత**

విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో రాఖీ కట్టిన ప్రతి మొక్క సంరక్షణ బాధ్యతను ఒక్కో విద్యార్థికి అప్పగించినట్లు ప్రధానోపాధ్యాయులు దిలీప్ తెలిపారు.మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోయడం, వాటి చుట్టూ పరిశుభ్రత పాటించడం, మొక్కలను ఎవరూ ధ్వంసం చేయకుండా చూడటం వంటి బాధ్యతలను విద్యార్థులు స్వీకరించారు. ఈ విధానం ద్వారా మొక్కలపై వారికి ఆత్మీయత పెరగడంతో పాటు బాధ్యతాయుతమైన పర్యావరణ పరిరక్షణ భావన అలవడుతుందని తెలిపారు.

**నాటడమే కాదు.. సంరక్షించడమే అసలు బాధ్యత**

ఒక మొక్కను నాటడం ఎంత ముఖ్యమో, నాటిన మొక్కను వృక్షంగా ఎదిగే వరకు సంరక్షించడం అంతకంటే ముఖ్యమని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించడంతో పాటు పర్యావరణ పరిరక్షణను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.

**విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం**

పాఠశాలలో నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమం విద్యార్థుల్లో సోదరభావంతో పాటు ప్రకృతిపై ప్రేమ, మొక్కలను కాపాడాలనే బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై చైతన్యాన్ని పెంపొందించింది. "చెట్టును కాపాడితే.. చెట్టు మనల్ని కాపాడుతుంది" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉమాశంకర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు మొక్కలకు రాఖీలు కట్టి వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు ప్రకృతి పరిరక్షణపై వినూత్న సందేశాన్ని అందించింది.



# నూతన దంపతులను ఆశీర్వదించిన సరిత తిరుపతయ్య

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 27)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర చేపలు, గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమైఖ్య చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య హాజరయ్యారు.ఏ. నాగరాజు, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు డాక్టర్ చరణ్ తేజ వివాహ వేడుకలో పాల్గొన్న సరిత తిరుపతయ్య నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా "రాఖీ" వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ అన్నదమ్ములకు స్వీట్లు పంచి రాఖీ కట్టిన**

**తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సరితమ్మ**



**గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 27)**

'రక్షా బంధన్' తోబుట్టువులకు పవిత్రమైన పండుగ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో గద్వాల నియోజకవర్గ ఆడపడుచుగా ప్రతి కష్టంలో తోడుగా నిలిచే కాంగ్రెస్ పార్టీ సోదరులకు తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సరితమ్మ రాఖీ కట్టి స్వీట్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ సందర్భంగా రాఖీ కట్టించుకున్న కాంగ్రెస్ పార్టీ అన్నదమ్ములు సరితమ్మ వారి కుటుంబానికి రక్షణగా నిలస్తామని ప్రతిజ్ఞ చేశారు.. అనంతరం చైర్ పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ తోడుంటారనే విశ్వాసానికి గుర్తు 'రాఖీ' పండుగ గద్వాల నియోజకవర్గ సోదర,సోదరీమణుల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేస్తుందని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆయా గ్రామాల సర్పంచ్ లు, మాజీ తాలూకా, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# విపత్తు నిర్వహణకు పక్కా ప్రణాళిక అవసరం

**విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 27)**

వరదలు, అగ్ని ప్రమాదాలు, తదితర విపత్తుల సమయంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, దీనికి పక్కా ప్రణాళిక అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కలెక్టరేట్లోనీ తన ఛాంబర్ లో జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమై మాట్లాడారు. బీచుపల్లి, అలంపూర్, నది అగ్రహారం వంటి నదీ పరివాహక తీర ప్రాంతాల్లో అత్యవసర సమయంలో రక్షణ చర్యలు చేపట్టేందుకు సరైన ప్రణాళికతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా నదుల్లో ప్రమాదవశాత్తు ఎవరైనా మునిగిపోతుంటే కాపాడేందుకు అక్కడి గజ ఈతగాళ్లు, మత్స్యకారులకు బోట్స్, లైఫ్ జాకెట్స్, తాళ్లు, తదితర పరికరాలను అందుబాటులో ఉంచేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఎవరైనా వ్యక్తులు తప్పిపోతే వెతికేందుకు, ఇతర అవసరాలకు డ్రోన్ కెమెరాలు వంటి యంత్రాలను కొనుగోలు చేయాలని సూచించారు. గద్వాల, ఆలంపూర్ లోని అగ్నిమాపక కేంద్రాల్లో ఫ్లోటింగ్ పోర్టబుల్ పంప్స్, రిమోట్ లైఫ్ బాయ్, తదితర రెస్క్యూ పరికరాలను తెప్పించేందుకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లతోపాటు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో, కలెక్టరేట్లో కూడా ఫైర్ సేఫ్టీ కోసం అవసరమైన యంత్రాలను తెప్పించేందుకు ప్రతిపాదనలు పంపాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిపిఓ శ్రీకాంత్, అగ్నిమాపక కేంద్రం ఎస్సై రాకేష్, డి సెక్షన్ పర్యవేక్షకులు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 27)**

గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ వైఎస్సార్ చౌక్ దగ్గర పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ లేక కాలేజీలు ఇబ్బందులు పడుతుంటే రేవంత్ రెడ్డి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలను రప్పిస్తా అనడం విడ్డూరంగా ఉందని అన్నారు.విద్యావ్యవస్థను పాతాళానికి తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఎన్నికల ముందు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ 2 లక్షల ఉద్యోగాలు,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు, రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు,నెలకు 4 వేల నిరుద్యోగ భృతి అంటూ అనేక హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు గత ఐదేండ్లుగా ప్రభుత్వాలు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడంతో దాదాపు రూ.15 వేల కోట్ల బకాయిలు పేరుకు పోయాయని గుర్తు చేశారు ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి ఉన్నత చదువులు చదువుతున్న దాదాపు 40 లక్షల మంది విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వీరిలో ఎక్కువ మంది దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే ఉంటారని ఫీజు బకాయిలు రాక కాలేజీల యాజమాన్యాలు అధ్యాపకులు, సిబ్బందికి జీతాలు ఇవ్వ లేకపోతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు బిజెపి సీనియర్ నాయకులు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, రజక నరసింహా పరమేశ్వర రెడ్డి కౌన్సిలర్ చంద్ర శేఖర్ బిజెవైఎం నాయకులు పాండు సాయి పవన్ మోహన్ రెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు

## అలీపురంలో రీసర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా, ఆగస్టు 27( మీడియా టుడే):**
వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం అలీపురం గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రీసర్వే ప్రక్రియలో భాగంగా చేపడుతున్న భూముల సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని పరిశీలించి, రికార్డులు మరియు క్షేత్రస్థాయి వివరాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. రీసర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రిసర్వే లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వెంట ఎడి సర్వే అధికారి శ్రీనివాసులు, ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఓటర్ సర్వే వార్డు సభను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**వరంగల్ జిల్లా, ఆగస్టు 27 (మీడియా టుడే):**
వరంగల్ జిల్లా చింతల్ ప్రాంతంలోని మున్సిపల్ కమిటీ హాలులో ప్రత్యేక సమగ్ర ఓటరు సర్వే (ా×=)పై నిర్వహించిన వార్డు సభను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. సర్వే ప్రక్రియ, ఓటర్ల అవగాహన, జాబితాలో పేర్ల పరిశీలన, అభ్యంతరాలు, సవరణలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల వివరాలను పరిశీలించి తప్పులుంటే నిర్ణీత ఫారాల ద్వారా సరిచేసుకోవాలని సూచించారు. అర్హులందరి పేర్లు జాబితాలో ఉండేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా లో నిద్రావస్తలో అధికారులు ప్రజాప్రతినిధులు

**జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల విస్తరిస్తున్న డెంగ్యూ వ్యాధి**

**జిల్లా కేంద్రంలో ఏ ఐక్యవేదిక.**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 27**
పట్టణంలో డెంగ్యూ బారిన పడి9 వివాహిత మహిళ, మరియు 8 సంవత్సరాల బాలిక మృతి వెనక అధికారుల చేతకానితనం, సరైన పరిపాలన లేకపోవడమే కారణం అంటున్న ప్రజలు.ఎప్పుడూ లేనంతగా నిస్తేజంగా వనపర్తిలో పరిపాలన. అంటూ బాహటాంగా విమర్శిస్తున్న ప్రజలు. కొద్ది మంది ప్రజా ప్రతినిధులు మాత్రం పని చేస్తున్నారు తప్ప మిగతావారు అవినీతి రాజకీయాలకి ప్రాధాన్యమిస్తున్నారని చర్చించుకుంటున్న ప్రజలు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది ప్రజలకు సేవ చేయడానికే, ప్రజల సొమ్ముతో జీతాలు ఇస్తున్నది పనిచేయడానికి అని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కనుక ఎమ్మెల్యే గారు కలెక్టర్ గారు వెంటనే ప్రజా ఆరోగ్యం పైన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తూ, వనపర్తి పట్టణంలో సీజనల్ వ్యాధులను అరికట్టే విధంగా పనిచేయాలని ప్రజల తరపున ఆఖిలపక్ష ఐక్యవేదిక విజ్ఞాపన చేస్తున్నది.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు




**వరంగల్ జిల్లా, ఆగస్టు 27, (మీడియా టుడే):**
వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట-4 అంగన్వాడి కేంద్రంలో గురువారం మున్సిపల్ కౌన్సిలర్స్, విద్యార్థిని, విద్యార్థులు రాఖీలు కట్టి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అంగన్వాడీ కేంద్ర పరిధిలోని 19వ వార్డ్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ కు 20 వ వార్డ్ కౌన్సిలర్ శ్రీరామోజు రోజా రాణి రాఖీ కట్టగా, అంగన్వాడి చిన్నారులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్స్ మాట్లాడుతూ స్నేహితులకు పాఠశాల స్థాయి నుండి రాఖీలు కట్టడం అలవాటు చేయడం ద్వారా సోదర భావం పెంపొందుతుందని తెలియజేస్తూ అందరికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 19,20 వార్డుల కౌన్సిలర్స్ ఎలకంటి విజయకుమార్, శ్రీరామోజు రోజా రాణి, అంగన్వాడీ టీచర్స్ నల్ల భారతి,వీస గౌసియా, ఆయా సునీత, మాధవి, రజిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల మాదిరిగానే దండోరా ఉద్యమ కారులను కూడా గుర్తించాలి

**ముదిగొండ వెంకటేశ్వర్లు**

**ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు**



**హాలియా టౌన్, నల్లగొండ జిల్లా, మీడియా టు డే నల్లగొండ బ్యూరో**
తేది - 27 -08 -2026 నాడు హాలియా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు దండోరా ఉద్యమ నాయకులు క్రియాశీలక పాత్ర పోషించిన విషయం తెలంగాణ సమాజానికి తెలుసని, తెలంగాణ ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర చైర్మన్ కె.కేశవరావు గారు దండోరా ఉద్యమ కారులకు కూడా ఇంటి స్థలం ,ఇందిరమ్మ ఇళ్లు , నెలకు 25 వేల పెన్షన్,అమర వీరుల కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఇట్టి విషయం పై దండోరా ఉద్యమ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే గారిని కలిసి మెమొరాండం అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఆదిమళ్ళ సత్య నారాయణ,విద్యార్థులు మహేష్,రాము,అంజి ,వినయ్,దశరధ, గిరి,రాజు,హర్ష వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులపై ఆర్అండ్ఆర్ కాలనీ పేరు పునరుద్ధరించాలి

**నిర్వాసితుల ప్రత్యేక గుర్తింపును తొలగించడం బాధాకరం**

**బిఆర్ఎస్ నాయకులు కొలిచేలిమి స్వామి**



**గజ్వేల్: ఆగస్టు 27 మీడియా టూ డే**
మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్వాసితుల కోసం ఏర్పాటు చేసిన ఆర్అండ్ఆర్ కాలనీలో జారీ చేస్తున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులపై 'ఆర్అండ్ఆర్ కాలనీ' పేరును తొలగించి 'ముట్రాజ్‌పల్లి--సంగాపూర్' పేర్లను ముద్రించడం శోచనీయమని మల్లన్న సాగర్ ముంపు గ్రామం లక్ష్మాపూర్ తాజా మాజీ సర్పంచ్ కొలిచేలిమి స్వామి,బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్వాసితుల ప్రత్యేక గుర్తింపును కాపాడుతూ రేషన్ కార్డులపై ఆర్అండ్ఆర్ కాలనీ పేరును తక్షణమే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రజలు తమ ఇళ్లు భూములు గ్రామాలను త్యాగం చేసి నిర్వాసితులుగా మారారని అలాంటి వారికి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాల్సింది పోయి కనీసం వారి ప్రత్యేక చిరునామా గుర్తింపును కూడా తొలగించే విధంగా వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు.గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 30 శాతం ఓటర్లను కలిగి ఉన్న నిర్వాసిత కాలనీకి ప్రత్యేక గుర్తింపు లేకుండా చేయడం వారి హక్కులను కాలరాయడమేనని విమర్శించారు.మల్లన్నసాగర్ నిర్వాసితులు ఇప్పటికే పరిహారం ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు ఓపెన్ ప్లాట్లు ఇతర హక్కులకు సంబంధించి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ పరిస్థితుల్లో స్మార్ట్ రేషన్ కార్డులపై కూడా ఆర్అండ్ఆర్ కాలనీ పేరును తొలగించడం నిర్వాసితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. వెంటనే రేషన్ కార్డులలో చిరునామాను ఆర్అండ్ఆర్ కాలనీ వేములఘాట్ ఏటిగడ్డ కిష్టాపూర్ పల్లెపాడు ఎర్రవల్లి లక్ష్మాపూర్ బ్రాహ్మణ బంజర్‌పల్లి సింగారం గా సరిచేసి నిర్వాసిత కాలనీకి ఉన్న ప్రత్యేక గుర్తింపును కొనసాగించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే నిర్వాసితుల హక్కులు కాలనీ గుర్తింపు కోసం గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆర్అండ్ఆర్ కాలనీ లక్ష్మాపూర్‌కు చెందిన కొలిచేలిమే స్వామితో పాటు బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి ఈ డిమాండ్‌ను వెల్లడించారు.

## మీరాలం ట్యాంక్‌ను పర్యాటకులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలి

**- సీఎం రేవంత్ రెడ్డి**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 27:**
హైదరాబాద్ మీరాలం ట్యాంక్‌ను ప్రముఖ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా సాగుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుముల ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ సాగుతున్న పనులను ఒక్కొక్కటిగా పరిశీలించారు.అత్యుత్తమ డిజైన్లతో పర్యాటకులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. కొనసాగుతున్న పనులపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ద్వారా అధికారులు వివరించారు. ప్రణాళికలను పూర్తిగా పరిశీలించిన తర్వాత ముఖ్యమంత్రి గారు అధికారులకు పలు సూచనలు చేశారు.నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ట్యాంక్ చుట్టూ జరుగుతున్న అభివృద్ధి పనులను ఓపెన్-టాప్ జీపులో ప్రయాణించి ఆ ప్రాంతాన్ని మొత్తంగా పరిశీలించారు. మీరాలం చెరువుపై నిర్మిస్తున్న సస్పెన్షన్ బ్రిడ్జ్ పనులను భారీ క్రేన్ సహాయంతో పైకి వెళ్లి చూశారు.చెరువులోకి మురుగు నీరు చేరకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే చెరువు నుంచి మూసీలోకి వరద నీరు వెళ్లేలా నాలాను విస్తరించాలని చెప్పారు.పర్యాటకులు చెరువులో వాటర్ స్పోర్ట్స్ కోసం డిజైన్ చేయాలని, చెరువు మధ్యలో ఉన్న ఐలాండ్‌లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్నందున మీరాలం చెరువును, పరిసర ప్రాంతాలను పర్యాటకులకు ఆకట్టుకునేలా ఏర్పాట్లు జరగాలని సూచించారు .ముఖ్యమంత్రి గారి ఆకస్మిక పర్యటన సందర్భంగా మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఉన్నతాధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు

## న్యాయం చేయడమే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**బండరావిపాకుల ముంపు బాధితులకు 125 మందికి రూ.8.33 కోట్ల పరిహారం చెక్కుల పంపిణీ**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 27**
నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన గ్రామాల నిర్వాసితులకు న్యాయం చేయడమే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎదుల రిజర్వాయర్ లో భాగంగా బండరావిపాకుల ముంపు గ్రామం నిర్వాసితులకు పరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథి గా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా 125 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.8.33 కోట్ల విలువైన పరిహారం చెక్కులను ఎమ్మెల్యే, కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. సాగునీటి ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడం తమ తొలి ప్రాధాన్యత అని తెలిపారు. బండరావిపాకుల ముంపు బాధితులకు నేడు పరిహారం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. తక్కువ వ్యవధిలోనే ప్రభుత్వం స్పందించి పరిహారం విడుదల చేయడం అభినందనీయమని, ఇందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బండరావిపాకుల, కొంకలపల్లి ముంపు నిర్వాసితుల కోసం ప్రభుత్వం మొత్తం రూ.67 కోట్ల పరిహారం విడుదల చేసిందని ఎమ్మెల్యే వెల్లడించారు. అందులో భాగంగా నేడు బండరావిపాకుల సంబంధించి 125 మంది లబ్ధిదారులకు రూ.8.33 కోట్ల చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. పరిహారం విడుదల ప్రక్రియలో కృషి చేసిన జిల్లా కలెక్టర్, ఆర్డీవో, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. మొత్తం 175 మందికి పరిహారం ఉండాల్సి ఉండగా, చనిపోయిన వారు, బ్యాంకు ఖాతాల సమస్యల వల్ల కొందరికి ఇప్పుడు చెక్కులు రాలేదని, వారికి త్వరలోనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముంపు పునరావాస గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. బండర్‌విపాకుల, కొంకలపల్లి, నాగరాల ఆర్అండ్ఆర్ గ్రామాల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరినట్లు చెప్పారు. ఈ గ్రామాల్లో ఇళ్లు అవసరమైన ప్రతి అర్హ కుటుంబానికి ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గ్రామాల సమీపంలో అర ఎకరం భూమిని కేటాయించే అంశంపై అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పర్యాటక శాఖ ద్వారా సుమారు రూ.2 కోట్ల నిధులు తీసుకువచ్చి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.గ్రామాల్లో ఇప్పటికే బోర్‌వెల్ సౌకర్యం, బీటీ రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న నీటి ట్యాంకుల నిర్మాణం తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రభుత్వం అందించిన పరిహారం మొత్తాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా ఆర్థికంగా ప్రణాళి కాబద్ధంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ముంపు బాధితులకు పరిహారం అందజేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే అధికారులు, ఎమ్మెల్యే చొరవతో బండరావిపాకుల గ్రామం ముంపు బాధితులకు ప్రభుత్వం పరిహారం త్వరగా విడుదల చేసిందని తెలిపారు. పరిహారం ద్వారా ప్రజలు తమ జీవనోపాధిని మంచిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, గోపాల్పేట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్, వైస్ చైర్మన్ సత్య శీలా రెడ్డి, ఆర్ అండ్ ఆర్ కమిటీ సభ్యులు, రెవెన్యూ అధికారులు, సర్పంచ్ రాజు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ముంపు బాధితులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివరాలను గుర్తించి నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరచి వివరాలు సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రెవెన్యూ అధికారులను ఆదేశించారు**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 27**
రాష్ట్రంలోని 22-ఏ, భూభారతి, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంచుకొని అందులో సమగ్ర రిసర్వే చేసేందుకు నిర్దేశించిన అంశాల పై గురువారం రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ భూభారతి డాటా ఆధారంగా ఎక్కడైనా 22 ఎ ఎక్స్ టెంట్ లో తేడాలు వస్తే వాటిని భూభారతి పోర్టల్ లోనే పరిష్కరించాలని సూచించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల్లో 22ఖ కింద నమోదు అయినట్లు ఉంటే వాటిని గుర్తించి నిర్ణీత ప్రొఫార్మాలో తాసిల్దార్ ల నుంచి సేకరించి నివేదిక సమర్పించాలని కలెక్టర్లను సూచించారు. ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేషన్ సిస్టం అమలు చేయాలని తెలియజేశారు. ఎస్ ఆర్ ఓ లో వచ్చిన ఫిర్యాదులను ఏరోజుకారోజు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దేవిధంగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంచుకొని ఆ గ్రామంలో సమగ్రంగా భూ రీసర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని వాటి సత్ఫలితాలు ఆధారంగా అన్ని గ్రామాల్లో రీ-సర్వే చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని ఆయా గ్రామాలు మండలాల్లో వ్యవసాయ వ్యవసాయేతర భూములు 22 ఎ లో నమోదు అయిన వాటిని గుర్తించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ప్రతి మండలంలోని ఒక గ్రామంలో భూముల రి సర్వే నిర్వహించే విధంగా సర్వయర్లను నియమించి అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏడి ల్యాండ్ సర్వేయర్ ను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ టి వినోద్ కుమార్ ఆర్డిఓ సుబ్రహ్మణ్యం ఎడి ల్యాండ్ సర్వేయర్ శ్రీనివాసులు, డి సెక్షన్ సూపరిటెండెంట్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు సవరణపై ఎలాంటి సందేహాలు ఉన్న గ్రామసభలలో నివృత్తి చేసుకోవాలి

### ఓటరు వివరాలు తప్పులు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టి తీసుకురావాలి

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: ఆగస్టు 27** ఓటర్లు తమ ఓటరు వివరాలను పరిశీలించి ఏవైన తప్పులు, అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామ సభలలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. గురువారం శామీర్ పేట్ గ్రామంలో సర్ పై నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ హాజరై, మట్లాడతూ గ్రామసభను పూర్తి పారదర్శకతతో, నిబంధనల ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటరు సవరణ పై ఏలాంటి సందేహాలు ఉన్న గ్రామ సభలలో నివృత్తి చేసుకోవాలన్నారు. 2002 లో ఓటరు జాబితాలో ఉన్న వివరాలు, ప్రస్తుతం ఉన్న జాబితాలో వివరాలు సరిచూడడం జరిగింది. మీరు ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలలో 2002 నాటి వివరాలు లేకపోయినట్లయిన, చిన్న చిన్న సవరణలు, ఉన్నట్లుతే వారి డాక్యుమెంట్స్ వెరిఫై చేసుకొని సవరణ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్స్ బి ఎల్ ఓ లు వచ్చి నోటీస్ ఇస్తారు, ఓటరుకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఇవ్వగలిగితే మీ పేరు ఫైనల్ జాబితాలో ఉంటుందని, ప్రతి ఒక ఓటరు బిఎల్ ఓలతో సహాకరించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు సవరణ జాబితాకు సంబంధించి 11 డాక్యుమెంట్స్ ఏవైతే ఉన్నాయో, మీ దగ్గర ఏది అందుబాటులో ఉందని చూసుకొని ఆ డాక్యుమెంట్స్ బిఎల్ఓకు ఇస్తే తప్పకుండా ఫైనల్ పబ్లికేషన్ చేసేటప్పుడు మీ పేరు, మీ కుటుంబ సభ్యులు వారందరి పేర్లు కూడా వస్తాయన్నారు. ఓటరు సవరణ పై ఏవైనా సందేహాలు ఉంటే అడగమని కలెక్టర్ కోరగా, కొంతమంది ఓటరు జాబితాలో ప్రస్తుత ఫోటో ఆప్ డేట్ కావడం లేదని తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ ఫైనల్ లిస్టులో ఫోటో సవరింపులు జరుగుతాయని తెలిపారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారు ఫార్మ్ 6, చనిపోయిన వాళ్లకు సంబంధించినది ఫార్మ్ 7, మీకు ఎటువంటి సవరణలు చేయాలన్నా అంటే పేరు, ఫోన్ నంబర్, అడ్రస్ వంటి ఎలాంటి సవరణలు ఉన్న ఫార్మ్ 8 లో చేసుకోవాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని సూచించారు. అనంతరం ప్రక్కనే ఉన్న అంగన వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో ఎంత మంది పిల్లలు ఉన్నారని, వారికి సరైన పౌష్టికాహారం అందుతుందా అని కలెక్టర్ అంగన్ వాడీ టీచరును అడిగి తెలుసుకున్నారు. పిల్లలు హైట్ కు తగిన వెయిట్ ఉండేలా వారికి ఆహారం అందించాలని సూచించారు. బరువు తగ్గకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నారులతో కలెక్టర్ ముచ్చటించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి, శామీర్ పేట్ తహాసీల్దారు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధరాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.

# ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి బీజేవైఎం

### -సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేవైఎం నాయకులు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 27 :** ఆర్మూర్ పట్టణం బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్మూర్ పట్టణ కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు చెందిన వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థుల చదువుకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.14,000 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ఫీజుల బకాయిలు బీజేపీ లడాయి అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందని తెలిపారు. విద్యార్థుల హక్కుల కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రెండు రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారని అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా, నిరాహార దీక్షను, విద్యార్థుల ఆందోళనలను ఏమాత్రం పట్టించుకోకుండా మొండి వైఖరి అవలంబించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలోని అనేక మంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, స్కాలర్‌షిప్‌లు అందకపోవడంతో వారి చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని వంశీ గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకు బీజేవైఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, జిల్లా సెక్రటరీ పుల్కం వేణు బీజేవైఎం ఆర్మూర్ టౌన్ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, కౌన్సిలర్ శ్రావణ్ గౌడ్, అరుణ్ , బీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు కిరణ్, బీజేవైఎం నాయకులు కలిగోట్ ప్రశాంత్, భారత్, సుజన్, వంశీ, నిఖిల్, విక్రమ్, శ్రీకాంత్, వినోద్, పవన్, ధనంజయ్, వినోద్ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఏఐ-ఆధారిత చర్మ క్యాన్సర్ నిర్ధారణపై పరిశోధనకు పీహెచ్.డీ.



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 27 :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ లోని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని శ్రీలక్ష్మి చెరుకూరి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డెర్మోస్కోపిక్ ఇమేజ్ విశ్లేషణను ఉపయోగించి చర్మ క్యాన్సర్ గుర్తింపు కోసం ఆప్టిమైజ్ ఎన్సెంబుల్ డీప్ లెర్నింగ్ మోడల్స్ రూపకల్పన, అభివృద్ధి'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.డి.వి. ప్రసాద్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, చర్మ క్యాన్సర్ ను ముందుగానే గుర్తించడంలో సహాయపడటానికి కచ్చితమైన, అర్థమయ్యే, విశ్వసనీయమైన కృత్రిమ మేధస్సు-ఆధారిత ఫ్రేమ్ వర్కును అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. ఈ పరిశోధన, ఆటోమేటెడ్ చర్మ క్యాన్సర్ నిర్ధారణలో ఎదురయ్యే క్లాస్ అసమతుల్యత, మల్టీ-క్లాస్ వర్గీకరణ, మోడల్ ఆప్టిమైజేషన్, ఓవర్ ఫిట్టింగ్ వంటి అనేక కీలక సవాళ్లను పరిష్కరిస్తుందన్నారు. ఈ పరిశోధన ఇంకా, లెసియన్ సెగ్మెంటేషన్, క్లినికల్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్ (సీడీఎస్ఎస్)ను చేర్చిన ఒక ఎఫ్ జి బి ఓ--ఆప్టిమైజ్డ్ ఎన్ సెంబుల్ ఫ్రేమ్ వర్కును పరిచయం చేస్తుందన్నారు. ప్రతిపాదిత ఈ ఫ్రేమ్ వర్కు, కచ్చితమైన, నమ్మకమైన, పారదర్శకమైన రోగనిర్ధారణ మద్దతును అందించడానికి రూపొందించినట్టు తెలిపారు. ఇది చర్మ క్యాన్సర్ ను ముందుగానే గుర్తించడంలో ఆరోగ్య సంరక్షణ నిపుణులకు సహాయపడటానికి, రోగ నిర్ధారణలో ఉండే వైవిధ్యాలను తగ్గించడానికి, వైద్య విధానంలో విశ్వసనీయమైన ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించడానికి గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. డాక్టర్ శ్రీలక్ష్మి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వికలాంగుల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ పిలుపు



**చివ్వెంల ఆగస్టు 27 మీడియా టుడే-:** వికలాంగుల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు. గురువారం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చివ్వెంల మండలం దురాజ్ పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పలువురు నిరుపేదలకు పండ్లు పంపిణీ చేసిన అనంతరం సంఘం ఎనిమిదవ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కోట్లాది మంది వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే వికలాంగులకు రాజకీయ ప్రాతినిధ్యం, రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం దేశంలో రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలపై ఉందన్నారు. కేవలం సంక్షేమ పథకాలతో వికలాంగుల సమస్యలు పరిష్కారం కావని, నిర్ణయాలు తీసుకునే అధికార వ్యవస్థలో వికలాంగులకు సముచిత స్థానం కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో రాష్ట్రాల్లో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగాఢిల్లీలోని ఎర్రకోటపై.. తెలంగాణలోని గోల్కొండ కోటపై వికలాంగుడే జాతీయ జెండా ఎగరవేసే రోజు వచ్చే వరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. దేశ రాజకీయాల్లో వికలాంగుల శక్తిని చాటిచెప్పే విధంగా ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు విస్తరిస్తామని. వికలాంగుల హక్కుల కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా సంఘం నిరంతరంగా పోరాటాలు, నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తూ ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్తోందన్నారు. భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలతో ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి వికలాంగులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని. ముఖ్యంగా“దేశానికి నరేంద్ర మోడీ చివరి సకలాంగుల ప్రధానిగా, తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డే చివరి సకలాంగుల ముఖ్యమంత్రిగా మిగిలేలా.. మన వికలాంగుల రాజ్యాధికార యుద్ధాన్ని కొనసాగిద్దాం” అంటూ సంఘం నేతలకు పిలుపునిచ్చిన ఆయనవికలాంగులందరూ రాజకీయ చైతన్యంతో ఏకమై రాజ్యాధికార సాధన కోసం ముందుకు రావాలని ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటి బాట పట్టించే విధంగా తెలంగాణ వికలాంగుల సమాజం మరో చారిత్రాత్మక పోరాటానికి సిద్ధం కావడంతోపాటు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు అధికారంలోకి వస్తే వికలాంగులకు అదేనెల 6000 పెన్షన్ ఇస్తామని ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని వికలాంగుల సంక్షేమ శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖ ఏర్పాటు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం ను సమర్థవంత అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలంగాణ స్థానిక సంస్థల్లో ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైనా ఏ ఒక్క హామీని నెరవేర్చని హస్తం పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ఆయన హస్తం పార్టీని అడ్రస్ లేకుండా చేసేందుకు సంఘం శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి సంఘం జిల్లా సీనియర్ నాయకులు పేర్ల సోమయ్య యాదవ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మున్నా మధు యాదవ్ గుండు శ్రీనివాస్ గౌడ్ సంఘం జిల్లా యువజన నాయకులు కొండ సైదులు యాదవ్ సంఘం మోతే మండల అధ్యక్షులు జిల్లేపల్లి శివకృష్ణ సంఘం జిల్లా మహిళా నాయకులు రుక్సానా క్రాంతి సంఘం నాయకులు భువనగిరి భద్రయ్య శ్రీకాంత్ రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు రాఖీ పండుగ వేడుకలు




**మంథని, ఆగస్టు 27 (మీడియా టుడే)**
పెద్దపెల్లి జిల్లా మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో, రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) పురస్కరించుకొని కళాశాల సాంస్కృతిక విభాగం, ఐక్యూఏసీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ముందస్తుగా రాఖీ పండుగ (రక్షాబంధన్) వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా భారతీయులందరూ జరుపుకునే పండుగ అని, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని ప్రజలందరూ సోదర సోదరీ భావంతో పాటు ఆప్యాయత ఐక్యతలకు చిహ్నంగా ప్రాచీన కాలం నుంచే ఈ పండుగను మన దేశంలో జరుపుకుంటున్నామని తెలిపారు. నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష, మనందరం దేశానికి రక్ష గా మెలగాలని విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థినిలు కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి రాఖీలు కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కార్నాటి కృష్ణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, కళాశాల సాంస్కృతిక విభాగం ఇన్చార్జి రామకృష్ణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్ ,బోధ నేతర సిబ్బంది, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# బల్మూరు మండలంలో ముసాయిదా ఓటర్ జాబితా పరిశీలన కార్యక్రమం



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 27):**
డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు, గురువారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలంలోని జిన్ కుంట, మహాదేవపూర్ గ్రామాల్లో ముసాయిదా ఓటర్ జాబితా పరిశీలన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ ముసాయిదా ఓటర్ జాబితాలో తమ పేరు నమోదై ఉందో లేదో పరిశీలించుకోవాలని, అలాగే పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో ఏవైనా తప్పులు లేదా లోపాలు ఉంటే సరిచేయించుకోవాలని సూచించారుఅదేవిధంగా కొత్తగా ఓటరుగా నమోదు కావాల్సిన వారు, ఓటర్ బదిలీ చేసుకోవాల్సిన వారు సంబంధిత ఫారాలను పూర్తి చేసి తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాంప్రసాద్ గౌడ్, మహాదేవపూర్ గ్రామ సర్పంచి సైదుల్,ఎంపీడీవో, ఎంఆర్వో, ఆర్ఐ, జీపీఓ, పంచాయతీ సెక్రటరీ, గ్రామ సర్పంచ్, బీఎల్ఏ సూపర్‌వైజర్ శివ, వార్డు మెంబర్లు, కార్యకర్త కురుమయ్య,జిన్ కుంట బి ఎల్ ఎ, తదితరులు పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు ఓటర్ జాబితాలో తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు.

# దామరకుంటలో డిజిటల్ పంట నమోదు ప్రక్రియ పరిశీలన

### మండల వ్యవసాయ అధికారి రాము

**మర్కూక్ ఆగస్టు 27 మీడియా టూ డే**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో జరుగుతున్న డిజిటల్ పంట నమోదు (డిజిటల్ క్రాప్ సర్వే) ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి రాము గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ తమ పంట వివరాలను డిజిటల్ పద్ధతిలో నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నియమించిన సర్వేయర్లకు రైతులు సహకరించి తమ పొలాల వద్ద పంట వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని కోరారు. డిజిటల్ పంట నమోదు ద్వారా రైతుల పంట వివరాలు ఖచ్చితంగా నమోదవుతాయని, భవిష్యత్తులో ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, కొనుగోలు కేంద్రాలకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు విష్ణు, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయుటకు క్రీడ పోటీలు దోహదం

### మండల విద్యాధికారి శ్రీనివాసమూర్తి

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 27):**



విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయడంలో క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల విద్యాధికారి శ్రీనివాసమూర్తి అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని ఎంఎస్ఎన్ పాఠశాల క్రీడా మైదానంలో ఎస్జీఎఫ్ మండలస్థాయి క్రీడా పోటీలను గురువారం ప్రారంభించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ప్రతిరోజూ ఏదో ఒక క్రీడలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని క్రీడల్లో పాల్గొన్నారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ నాగేశ్వరరావు, జీహెచ్ఎమ్ లు బాలస్వామి, గోపాల్, పీడీలు స్వరూప, చంద్రకళ, సూర్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిన్నారం పోచమ్మ తల్లి విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న

## పటాన్ చెరు మండల ఇన్‌చార్జి, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 27 :** జిన్నారం మున్సిపల్ లో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పోచమ్మ తల్లి విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో పటాన్ చెరు మండల ఇన్‌చార్జి, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పోచమ్మ తల్లి విగ్రహ ఊరేగింపులో శ్రీకాంత్ గౌడ్ గారు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా గడీల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంప్రదాయాలకు పోచమ్మ తల్లి ఆలయాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని అన్నారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తి, సమష్టి కృషితో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం బీఆర్ఎస్ మున్సిపల్ ఇంచార్జ్ వెంకటేష్ గౌడ్ , బీఆర్ఎస్ నాయకులు బండి శ్రీకాంత్ గౌడ్ ,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు సవరణ పై ఎలాంటి సందేహాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలి

## జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ ఆగస్టు27**

జిల్లాలోని కీసర సర్కిల్ పరిధిలోని చీర్యాల గ్రామంలో కీసర మండలం తాసిల్దార్ యాదగిరి రెడ్డి అధ్యక్షతన గురువారం ఎస్ ఐ ఆర్ పై గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి హాజరై ఓటర్లు తమ ఓటరు వివరాలను పరిశీలించి ఏవైన తప్పులు, అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామ సభలలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామసభను పూర్తి పారదర్శకతతో, నిబంధనల ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటరు సవరణ పై ఏలాంటి సందేహాలు ఉన్న గ్రామ సభలలో నివృత్తి చేసుకోవాలన్నారు. 2002 లో ఓటరు జాబితాలో ఉన్న వివరాలు, ప్రస్తుతం ఉన్న జాబితాలో వివరాలు సరిచూడడం జరిగింది. మీరు ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలలో 2002 నాటి వివరాలు లేకపోయినట్లయిన, చిన్న చిన్న సవరణలు, ఉన్నట్లుతే వారి డాక్యుమెంట్స్ వెరిఫై చేసుకొని సవరణ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్స్ బి ఎల్ ఓ లు వచ్చి నోటీస్ ఇస్తారని, ఓటరుకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఇవ్వగలిగితే మీ పేరు ఫైనల్ జాబితాలో ఉంటుందని, ప్రతి ఒక ఓటరు బిఎల్ ఓలతో సహాకరించాలని ఆయన కోరారు.




గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ సవర్ణపై ఉన్న సందేహాలను, వారి యొక్క సలహాలను సూచనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎస్ ఐ ఆర్ లో పాల్గొన్న సంబంధిత అధికారులను సిబ్బందిని గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, జిల్లాల తిరుమల్ రెడ్డి, కోల బాలరాజు యాదవ్, కోల కృష్ణ యాదవ్, బోడ శ్రీనివాసరావు, కోల అశోక్ యాదవ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, బక్కని నర్సింగరావు వివిధరాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.

# చెన్నకేశవపురంలో బీసీ కమిటీ హాల్‌కు రూ.35 లక్షలు మంజూరు

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి బీసీ నాయకుల కృతజ్ఞతలు

**నడిగూడెం , ఆగస్టు 27(మీడియా టుడే)–:** మండలపరిధిలోని చెన్నకేశవపురం గ్రామంలో బీసీ కమిటీ హాల్ నిర్మాణానికి డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా రూ. 35 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి గ్రామ సర్పంచ్, బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.గురువారం బీసీ కమిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గోసుల రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూత్కూర్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి, మండల నాయకులు గుండు శ్రీనివాస్, బీసీ సంఘ నాయకులు కాసాని శివకుమార్, పీఏసీఎస లావణ్య, ఎంపీవో ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి జి. సురేష్, ఉపసర్పంచ్ కటికల పుల్లయ్య, గ్రామ పెద్దలు గుజ్జర్లపూడి అర్జున్ రావు, అనంతుల ఉపేందర్, మేకల కృష్ణయ్య, మేకల గోవర్ధన్, సంకోజ్ జానయ్య, వార్డు సభ్యులు వీరబాబు, మనోజ్, ఉమ, స్వరూప, విజయ, ఉపేందర్, కరుణాచారి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 27:** అంజయ్య నగర్ లో అక్రమ నిర్మాణం కూలి మనుషులు చనిపోయాక కళ్ళు తెరిచిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మరియు సిబ్బంది. అధికారుల పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో ఉండడం లేదు అని అర్థం అవుతుంది. చైన్మాన్ సిబ్బంది నిద్రపోతున్నారా ఇప్పుడు నిబంధనలు ఉల్లంఘించిన అక్రమ నిర్మాణాలపై కొనసాగుతున్న చర్యలలో భాగంగా, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జవీజ బృందాలు మూడు జోన్లలోనూ తనిఖీలు మరియు చర్యలను కొనసాగిస్తున్నాయి.ప్రస్తుతం నిబంధనలు ఉల్లంఘించిన 54 అక్రమ నిర్మాణాలు గుర్తించబడ్డాయి అని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలిపారు.(1): 21 భవనాలు కూల్చివేయబడ్డాయి.(2): 14 నోటీసులు జారీ చేయబడ్డాయి.(3): 1 అనధికృత నిర్మాణం స్వాధీనం చేసుకోబడింది.(4): తదుపరి కూల్చివేత చర్యల కోసం 33 కేసులు పెండింగ్‌లో ఉన్నాయిజోన్ల వారీగా కూల్చివేతలు:(1): శేరిలింగంపల్లి జోన్ -- 9(2): కూకట్‌పల్లి జోన్ -- 6(3): కుత్బుల్లాపూర్ జోన్ -- 6భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించడానికి జవీజ బృందాలు క్షేత్రస్థాయిలో గుర్తింపు మరియు తనిఖీ చర్యలను కొనసాగిస్తాయి. గుర్తించిన అన్ని అక్రమ నిర్మాణాలపై, నిర్దేశిత విధానం మరియు వర్తించే నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని అని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలిపారు.

# ఎమ్మార్వో ఆఫీస్ లో ఉన్న ఆధార్ సెంటర్ లైసెన్స్ ను రద్దు చేయాలి

-ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన బీజేవైఎం నాయకులు

-ఆధార్ సెంటర్లో అసాంఘిక కార్యకలాపాలు --ఒకే వర్గానికి కొమ్ము కోస్తున్నారని ఆరోపణ

-ఒక వరానికి చిన్నచూపు చూస్తున్న ఆధార్ నిర్వాహకులు --మహిళలు విద్యార్థినుల పట్ల ఫోటోలు కామెంట్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 27 :** ఆర్మూర్ పట్టణ శాఖ బీజేవైఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎమ్మార్వో ఆఫీస్ కాంపౌండ్ వాల్ లోపల ఉన్న అధర్ సెంటర్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ మరియు ఒకే వర్గానికి కొమ్ముకాస్తున్న ఒక వర్గాన్ని చిన్నచూపు చూస్తూ అక్కడికి వచ్చిన మహిళలు విద్యార్థినులపై ఫోటోలు మరియు కామెంట్ చేస్తూ ఉన్నారు. పోకిరిలపై ఈ ఆధార్ సెంటర్ లైసెన్స్ ని రద్దు చేయాలి లేనిచో బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలతో ధర్నా కార్యక్రమం చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఉదయ్ గౌడ్, కౌన్సిలర్ శ్రావణ్, బీజేవైఎం నాయకులు భరత్, సృజన్, మనీష్, శ్రీకాంత్, ధనంజయ్, నిఖిల్, వినోద్, పవన్, నాయకులు పాల్గొన్నారు.



### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన

# కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివ



**నడిగూడెం ఆగస్టు 27 మీడియా టుడే–:** నడిగూడెం మండలం కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివ ఒక ప్రకటనలో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఉత్తమ్ దంపతులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు నల్గొండ జిల్లా జల ప్రదాతగా అపర భగీరథుడుగా బీడు వారిన భూములు దహార్తిని తీర్చుతున్న నాయకులు ఉత్తంకుమార్ రెడ్డి గురించి నాయకురాలు ఉత్తం పద్మావతి గురించి పదేపదే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేస్తున్న చౌకబారు విమర్శలను ఖండిస్తున్నాం వేలకోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు రాష్ట్రంలో ప్రతి ఇంటికి సన్న బియ్యం రోడ్లు విద్య వైద్య లాంటి మౌలిక సదుపాయాలతో రాష్ట్రంలోనే కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలను అగ్రగామిగా నిలబెడుతున్న నాయకుల గురించి ఇలాంటి ఆరోపణలు మానుకోవాలి రాష్ట్ర రాజకీయాల్లో ఉత్తం పద్మావతి ఉత్తంకుమార్ రెడ్డి జీవితం సువర్ణ అక్షరాలతో లిఖించదగిన అధ్యాయం తక్షణమే మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించు కోవాలని కోరుతున్నాం

# మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా ఎంపికలు



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 27):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల ఎంపికలు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎంఎస్ఎన్ పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు మండల ఎంఈఓ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాలీబాల్ కబడ్డీ కోకో అండర్ 14,17 విభాగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంపిక చేస్తామని వార్తలు తెలిపారు. మండల పరిధిలోని ప్రతి పాఠశాల నుంచి క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# రక్షాబంధన్ కార్యక్రమం




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 27):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట విశ్వహిందూ పరిషత్ & బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గురువారంరక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనమిద్దరం దేశానికి రక్ష అన్న నినాదంతో సోదరీమణులకు రాఖీలు కట్టి, సోదర--సోదరీ బంధానికి ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు సోదరభావాన్ని కాపాడుతూ హిందూ సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేయాలనే సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ, బజరంగ్ దళ్, బీజేపీ, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.మన సంస్కృతి మన బంధం. మన రక్షణ,హిందూ ఐక్యం జాతి శక్తి -- దేశ రక్షణ చాటిచెప్పారు.

# తప్పులు లేని ఓటరు జాబితానే ఎస్ ఐ ఆర్ లక్ష్యం

## అర్హులైన పోటోల్కు ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 27):** అర్హులైన ప్రతి ఓటర్ పేరు జాబితాలో ఉండేలా తప్పులను సరిచేసి ఖచ్చితమైన ఓటర్ మసాయిదా జాబితా రూపొందించడమే ఎస్ ఐ ఆర్ లక్ష్యమని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పార్టీ అన్నారు గురువారం నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల లో ఎస్ ఐ ఆర్ లో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పరిశీలించారు. ఓటర్ల ఆధారాలు అభ్యంతరాలను పరిశీలించి ఒక ఓటరు వివరాలను యాప్ లో స్వయంగా అప్లోడ్ చేశారు గ్రామంలోని మూడు పోలింగ్‌కేంద్రాల పరిధిలో 3, 010 మంది ఓటర్లు ఉండగా చిన్నపాటి తప్పుల సవరణ కోసం 43 మందికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు తొలగించకూడదని, అనర్హుల వివరాలను కొనసాగకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకుని తప్పులుంటే ఆధారాలతో సరిచేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో బన్సీలాల్, బి ఎల్ ఓ లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు రాఖీ వేడుకలు



**నడిగూడెం, ఆగస్టు 27(మీడియా టుడే)–:** శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల లో వృక్షానికి రాఖీ కట్టి ముందస్తు వేడుకలు జరుపుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రకృతి రక్షణకు చక్కని సందేశాన్ని అందించారు.రాఖీ పండుగ సోదరసోదరీల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది.అదే స్ఫూర్తితో విద్యార్థులు చెట్లను తమ సోదరులుగా భావించి రాఖీలు కట్టారు.చెట్లు మనకు ఆక్సిజన్, నీడ, పండ్లు, ఔషధాలు అందిస్తున్నాయి.వృక్షాలు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి.అందుకే ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షించాలని ఉపాధ్యాయులు సూచించారు.చెట్లను నరకకుండా, మొక్కలను నాటి వాటిని పెంచాలని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతను పెంపొందించుకోవాలని కోరుకున్నారు."వృక్షాలను కాపాడుదాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే నినాదంతో అవగాహన కల్పించారు.ప్రకృతిని రక్షించడం మనందరి బాధ్యత అని ఈ కార్యక్రమం చాటి చెప్పింది.ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు యం డి మౌలానా,మిరాజుద్దీన్,కత్తి వెంకటేశ్వర్లు,జుట్టుకొండ నవీన్,ఏపూరి పర్వతాలు,లలిత,విద్యార్థులు పాల్గొన్నారు

మీడియా టుడే
శుక్రవారం, ఆగస్టు 28, 2026

## రక్షాబంధన్ అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక కీసర సీఐ ఆంజనేయులు



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఆగస్టు 27**
రక్షాబంధన్ అంటే అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతికగా నిలుస్తుందని కీసర సీఐ ఆంజనేయులు అన్నారు. గురువారం కీసర గ్రామంలోని స్వయం సహాయక సంఘం గ్రూప్లలోని మహిళలు సహచరుల కీసర సీఐ కి రాఖీలు కట్టి రాఖీ పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు. రాఖీలు కట్టించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, అనిల్ కుమార్, జ్ఞానేంద్ర రెడ్డి, శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తి పీఎం శ్రీ స్కూల్లో ఆకస్మిక తనిఖీలు

**పీఎం శ్రీ పాఠశాలను సందర్శించిన పరీక్షల విభాగం డైరెక్టర్ లింగయ్య**



**మర్కూక్ ఆగస్టు 27మీడియా టూ డే**
రాష్ట్ర వ్యాప్తంగా పీఎం శ్రీ పాఠశాలల్లో జరుగుతున్న తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి పీఎం శ్రీ పాఠశాలను డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ డైరెక్టర్ కె. లింగయ్య సందర్శించారు.పాఠశాలలోని సైన్స్ ల్యాబ్ అటల్ టింకరింగ్ ల్యాబ్ గ్రంథాలయం మధ్యాహ్న భోజన పథకం స్పోర్ట్స్ మెటీరియల్ మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యసన ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం తెలంగాణ పబ్లిక్ స్కూల్ – మర్కుక్ ను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి విద్యా సదుపాయాలపై ఆరా తీశారు. సమస్యల సత్వర పరిష్కారానికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ ఎంఈఓ ఎ. వెంకట రాములు, ములుగు ఎంఈఓ ఎ.ఉదయ భాస్కర్, పాములపర్తి ఇన్చార్జి హెచ్ఎం ఫణీంద్రుడు, మర్కుక్ (టీపీఎస్)తెలంగాణ పబ్లిక్ స్కూల్ హెచ్ఎం జి. వెంకటేశం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవేపై బెల్ట్ షాపులు నడిపితే కఠిన చర్యలు

**గరిడేపల్లి ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ హెచ్చరిక**



**గరిడేపల్లి: ఆగస్టు 27 మీడియా టుడే:**
నేషనల్ హైవే భద్రత, ట్రాఫిక్ నియంత్రణే లక్ష్యంగా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో వ్యాపారులకు ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. హైవే వెంట ఉన్న బెల్ట్ షాపులు, హోటళ్లు, కిరాణా దుకాణాల యజమానులను పిలిపించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.?ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ ముఖ్య సూచనలు మరియు హెచ్చరికలు:?బెల్ట్ షాపులపై ఉక్కుపాదం: నేషనల్ హైవే పరిధిలో అక్రమంగా మద్యం విక్రయించే బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించామని, అనుమతి లేకుండా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
?సిసి కెమెరాలు తప్పనిసరి: హైవే వెంట ఉన్న ప్రతి దుకాణంలోనూ విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. దుకాణాల వద్ద ప్రతి నిఘా నీడలో ఉండటం వల్ల నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.?ట్రాఫిక్కు ఆటంకం కలిగిస్తే చర్యలు: హోటళ్లు, వ్యాపార సంస్థల ముందు వాహనాలను ఇష్టారాజ్యంగా రోడ్డుపై నిలిపితే సహించేది లేదన్నారు. హైవేపై అడ్డగోలు పార్కింగ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.?ప్రజల భద్రతకు ముప్పు కలిగించే ఏ చర్యలనైనా సహించేది లేదని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. పోలీసులు చేపట్టిన ఈ చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, నిబంధనలు ఉల్లంఘించే వారిపై నిరంతర నిఘా ఉంచాలని కోరారు.

## కోస్గి మున్సిపల్ 5వ వార్డులో గ్రామసభ

**కోస్గి మీడియా టుడే ఆగస్టు 27:**



నేడు కోస్గి మున్సిపల్ 5వ వార్డులో గ్రామ సభ నిర్వహించారు. ా×= ప్రక్రియలో తొలగించిన ఓటర్ల వివరాలు, పింఛన్లు దరఖాస్తులు, రేషన్ కార్డుల గురించి వివరించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బస్వపురం ఓంప్రకాష్ గౌడ్, వార్డు అధికారి, ప్రభుత్వ సిబ్బంది, డీలర్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ కిష్టయ్య,వెంకట్రాములు గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవయ్య నాయకులు చిన్న వెంకటయ్య, రాములు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగస్టు 27 న్యూస**



: శంషాబాద్లోని అతిథి కన్వెన్షన్ హాల్లో జరిగిన బాలాపూర్ సౌమ్యరెడ్డి, హరీశ్వర్రెడ్డి వివాహ వేడుకలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అదేవిధంగా శంషాబాద్లోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన తిరుపతిరెడ్డి, అఖిల వివాహ వేడుకలోనూ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు సుఖసంతోషాలతో కూడిన వైవాహిక జీవితం కలగాలని ఆకాంక్షించారు.

# రేషన్ బియ్యం కొరతపై స్పందించిన సామిడి గోపాల్ రెడ్డి

**ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో పేదలకు అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకుడు**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 27 న్యూస్**
ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో గత నాలుగు రోజులుగా రేషన్ షాపుల్లో బియ్యం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు ౹ూజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన సామిడి గోపాల్ రెడ్డి రేషన్ షాపులను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సంబంధిత ఱూూ,ాూూ అధికారులతో ఫోన్లో మాట్లాడి బియ్యం కొరతపై వివరించారు.వివిధ జిల్లాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో ఇక్కడికి వలస రావడంతో రేషన్ బియ్యానికి డిమాండ్ పెరిగి కొరత ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. అయితే పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటల్లో సమస్యను పరిష్కరించాలని సామిడి గోపాల్ రెడ్డి అధికారులను కోరారు.రేపటి నుంచి రేషన్ షాపుల్లో బియ్యం అందుబాటులో ఉంటుందని సామిడి గోపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు జెటవత్ రవినాయక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ చరణ్ సామిడి, ప్రశాంతి హిల్స్ డివిజన్ యూత్ అధ్యక్షులు వరికుప్పల శివ, చీూఖ× అధ్యక్షులు అకిటి దీక్షిత్, ఆలేటి గిరిబాబు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు టిట్ల కృష్ణ, గడి వేముల కృష్ణ, లక్ష్మా చారి, వీరన్న, గుడేటి నర్సింహా, జానయ్య, కేతావత్ చిన్న, లోకేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల, ప్రమాదాల అదుపుకు పకడ్బందీ ప్రణాళిక

**ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు -సామాజిక అంశాలపై ప్రజల్లో చైతన్యం**

**వాహనాలు బ్రేక్ డౌన్ అయితే 112 కు కాల్ చేయాలి**

**డి.ఎస్.పి, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో తనిఖీ నిర్వహించిన ఎస్పి నర్సింహ**



**కోదాడ, ఆగస్టు 27 (మీడియా టుడే)–:**
పలు రకాల నేరాలు, రహదారులపై ప్రమాదాల అదుపుకు పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎస్పీ నర్సింహ స్పష్టం చేశారు. గురువారం కోదాడ డి.ఎస్.పి కార్యాలయం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో తనిఖీ నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.. పెరుగుతున్న జన సమర్థంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందువల్ల ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల భద్రత కు సముచిత ప్రాధాన్యత ఇస్తున్నామని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు, సామాజిక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించి చైతన్యం తెచ్చేందుకు పోలీసు యంత్రాంగం సమాయత్తమవుతుం దన్నారు. రహదారులపై వాహనాలు బ్రేక్ డౌన్ అయినట్లయితే వెంటనే 112 కు డయల్ చేయాలని ఆయన వాహనదారులకు ప్రయాణికులకు సూచించారు. ప్రజల భద్రతలో అనుక్షణం అప్రమత్తతతో ఉండాలని పోలీసులకు సూచించారు. సాంకేతికతను అవగతం చేసుకొని స్మార్ట్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లో పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని డి.ఎస్.పి కి సూచించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈ తనిఖీ నిర్వహణలో డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి, సిఐలు శివశంకర్ నాయక్ చరమందరాజు రామకృష్ణారెడ్డి ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి ఎస్సైలు నవీన్ మోహన్ ఆర్ఎస్ఐ అఖిల్ పాల్గొన్నారు.

# అక్క కోసం 10అడుగుల రాఖీ చిత్రించి అంకితం

**తమ్ముడు రామకోటి రామరాజు -అక్క ప్రేమకు ప్రతిరూపంగా బిస్కెట్లతో భారీ రాఖీ**



**గజ్వేల్ ఆగష్టు 27మీడియా టూ డే**
అక్క పైన ఉన్న అపారమైన ప్రేమకు గుర్తుగా అక్క మధుర జ్ఞాపకాలను రాఖీ రూపంలో నిలిపి తన ప్రేమకు ప్రతీకగా వివిధ రకాల బిస్కెట్లతో 10 అడుగుల భారీ రాఖీ చిత్రాన్ని రూపొందించారు. మూడు రోజులపాటు శ్రమించి ప్రేమతో రూపొందించిన రాఖీ చిత్రాన్ని గురువారం ఆవిష్కరించి తన అక్కకు అంకితం చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.అమ్మ తర్వాత అమ్మలా ఆప్యాయతను పంచిన నా అక్క ప్రతి సంవత్సరం నా చేతికి రాఖీ కట్టేదని ఆమె కట్టిన రాఖీ నాకు కేవలం దారం కాదు ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని నింపేదన్నారు. అక్క కట్టిన రాఖీతో బలం పొందిన ఈ చేతితోనే నేడు లక్షలాది మంది భక్తులచే శ్రీరామ నామాన్ని లిఖింపజేస్తున్నాను. అదే చేతితో ఎన్నో దేవతా చిత్రాలను రూపొందించి ప్రజల అభిమానంతో పాటు అనేక అవార్డులను అందుకున్నానన్నారు. నా కళకు, నా సేవకు అక్క ప్రేమే ఒక స్ఫూర్తి అని తెలిపారు. గతంలోనూ అక్క జ్ఞాపకాలను సజీవంగా ఉంచేందుకు పలు రాఖీ చిత్రాలను రూపొందించినట్లు చెప్పారు. అక్క తమ్ముడి మధ్య చెరగని ప్రేమానుబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ రాఖీ చిత్రాన్ని తిలకించిన ప్రజలు, ప్రముఖులు రామకోటి రామరాజును అభినందించారు.

## నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కబడ్డీ ఛాలెంజర్ ట్రోఫీ బ్రోచర్ ఆవిష్కరణ చేసిన నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**మోడరన్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ మండల కేంద్రంలో మహిళా కబడ్డీ పోటీలు**



**హుజూర్నగర్ :– ఆగస్ట్ 27 ( మీడియా టుడే)**
సూర్యాపేట జిల్లా స్థాయి అండర్ 17 శ్రీ కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి ఛాలెంజ్ ట్రోఫీగా హుజూర్నగర్ మండల కేంద్రంలో మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది . ఇట్టి కార్యక్రమానికి ప్రారంభకులుగా నీటిపారుదల పౌర శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఆహ్వానించుటకు మోడ్రన్ కబడ్డీ నిర్వాహకులు మోర్తాల నాగిరెడ్డి హైదరాబాద్ గ్రీన్ బంజర హిల్స్ లో ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి ఆ ఛాలెంజ్ ట్రోఫీ గురించి వివరించి ప్రారంభానికి ఆహ్వానించి వారి చేతుల మీదుగా బ్రోచర్ని విడుదల చేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో మంత్రినియోజకవర్గంలో చేస్తున్నటువంటి అభివృద్ధిని కొనియాడుతూ ప్రజల పట్ల తాను చూపిస్తున్నటువంటి ప్రేమ ఆధార అభిమానులను వివరిస్తూ క్రీడలపై కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక శారద నిర్వహించి జాతీయస్థాయిలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను కూడా పంపించేందుకు కృషి చేయాలని మోడరన్ కబడ్డీ నిర్వాహకులు విన్నవించారు పురుషులకు యువకులకు ఉన్నట్లే క్రీడలు మహిళలకు కూడా నిర్వహిస్తే వారు మానసికంగా ధైర్యంగా ఉంటారని క్రీడల ద్వారా కూడా మంచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుకోగలుగుతారని నిర్వహించేటువంటి నిర్వాహకులు ఇట్టి కార్యక్రమంలో తెలియపరిచారు ఇట్టి క్రీడలు నిర్వహిస్తున్నటువంటి మాజీ క్రీడాకారుడు సూర్యాపేట జిల్లా మోడరన్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి బాధ్యత వహిస్తున్నట్టు తెలియపరిచాడు

# డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై గ్రామ పంచాయతీలో సమావేశం




**కోదాడ, ఆగస్టు 27 (మీడియా టుడే)–:**
డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై గురువారం దోరకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలోని డ్రాఫ్ట్ ఓటరు జాబితాను పరిశీలించి, ఓటర్ల పేర్లు, చిరునామాలు, వయస్సు తదితర వివరాలను పరిశీలించారు.జాబితాలో పేర్లు తప్పుగా నమోదైన వారు, పేర్లు లేకపోయిన వారు లేదా ఏవైనా అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత అధికారులకు తెలియజేసి సవరణలు చేయించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. గ్రామం లో ఓటర్ల నివాస పత్రం లేని వాళ్ళకి నోటీసులు అందజేయడం జరిగిందిఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఓటర్లు మరియు ప్రజాప్రతినిధులు తమ వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణల కోసం నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు పత్తిపాక రాము పాలడుగు జాన్, కన్నె రామకృష్ణ , గోవింద వెంకటయ్య, పత్తిపాక వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, శోభన్ బాబు, సుంకర మల్లయ్య ,సైదులు, బి ఎల్ వో లు కృష్ణవేణి ,ఆదిలక్ష్మి, నాగమణి,అరుణ, ఎఫ్ఎ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలకు అడ్డంగా ఉన్న కొమ్మల తొలగింపు



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 27):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డు మధుర నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను విద్యుత్ అధికారులు తొలగించారు. చెట్ల కొమ్మలను వల్ల ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యచే పట్టినట్లు అధికారులు తెలిపారు. కొమ్ముల తొలగింపు పనులను స్థానిక కౌన్సిలర్ గౌరీ శంకర్ పరిశీలించారు.

మీడియా టుడే
శుక్రవారం, ఆగస్టు 28, 2026

# అంబులెన్స్‌లో సురక్షిత ప్రసవం

### 108 సిబ్బందికి కుటుంబ సభ్యుల ఘన సన్మానం



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 27 మీడియా టుడే న్యూస్**

ఆపదలో ఉన్న గర్భిణికి సకాలంలో అత్యవసర సేవలందించి, అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం జరిగేలా కీలక పాత్ర పోషించిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించి చిరు సన్మానం చేశారు. ఉప్పుల లావణ్య--రంజిత్ దంపతులకు చెందిన గర్భిణికి అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించిన 108 పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటీ ప్రవీణ్ ఎలాంటి ఆందోళనకు గురికాకుండా సమయస్ఫూర్తితో స్పందించారు. అంబులెన్స్‌లోనే అవసరమైన వైద్య సహాయాన్ని అందిస్తూ, సురక్షిత ప్రసవం జరిగేలా చర్యలు చేపట్టారు. వారి సేవా తత్పరతతో లావణ్య పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, చిన్నారి ఇద్దరూ సురక్షితంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఆ క్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచి, తల్లి--బిడ్డల ప్రాణాలను కాపాడేందుకు కృషి చేసిన నాగరాజు, ప్రవీణ్‌ల సేవలను వారు ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా దురిశెట్టి, కొమ్ముల యాకయ్య, కొత్తపెల్లి రాజు, స్వామి, బన్నీ, చిన్నరాజు, రజనీకాంత్, రాజు, రఘుపతి, నాగరాజు తదితరులు 108 సిబ్బందిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సకాలంలో స్పందిస్తూ, ప్రాణాలను కాపాడడమే తమ బాధ్యతగా భావిస్తున్న 108 సిబ్బంది సేవలకు ఈ సన్మానం మరో అరుదైన గుర్తింపుగా నిలిచింది.

# సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం లక్కవరం గ్రామంలో ముత్యాలమ్మ పండుగ లో భాగంగా ఎత్తిన చల్ల కుండలి



లక్కవరం గ్రామంలో ఈనెల 30వ తారీకు ఆదివారం రోజు నిర్వహించే ముత్యాల పండుగలు భాగంగా గ్రామంలో చల్లకుండా ఎత్తడం జరిగింది చల్లకుండా ఎత్తి కార్యక్రమం ఈరోజు గురువారం శుక్రవారం శనివారం మూడు రోజులు పాటు చల్లకుండా ఇచ్చే కార్యక్రమం ఉంటుందని తదుపరి ఆదివారం రోజు ఉదయం ఏడు గంటలకు గ్రామ పెద్ద కాపు గారి బోనం మరియు ఏటపోతులు ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి మొక్క చెల్లించడంతో జాతర ప్రారంభం అవుతుందని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గుడి చైర్మన్ చామకూరి గురుపాదం గారు ఉపసర్పంచ్ కస్తాల శాంతయ్య గారు గ్రామ శాఖ అధ్యక్షులు చవగాని సైదు గారు చామకూరి మధు గారు వార్డు నెంబర్ బడిశ నాగార్జునసాగర్ గారు పెద్ద గొల్ల లు కొత్త నాగరాజు గారు జడ మల్లయ్య గారు ఎడ్ల కోటిరెడ్డి గారు పెద్ద కుమ్మరి కొత్త పుల్లయ్య గారు పెద్ద చాకలి దుగ్గి వెంకన్న గారు పెద్ద మాదిగ రానపంగు జగన్నాథం గారు మన్యం నరసయ్య గారు మాజీ వార్డ్ మెంబర్ మేరీగా రామయ్య గారు ఎల్లావుల సైదులు గారు సురిగి కృష్ణ గారు ఓరుగంటి రామకృష్ణ మధు గారు రణ పంగు మట్టయ్య గారు కొత్తపల్లి రాము గారు కష్టాల దావీ

# విధుల్లో నిర్లక్ష్యం వహించిన తాసిల్దార్ సస్పెండ్



**మెట్పల్లి మీడియా టుడే- ఆగస్ట్ 27**

తహాశీల్దార్ నీత పై జగిత్యాల కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కొరడా ఝుళిపించారు. మెట్పల్లి ఆర్డీవో నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం.. భూ భారతి, ప్రత్యేక ఓటర్ సవరణ(రా×=) పనుల్లో తీవ్ర జాప్యం, నిర్లక్ష్యం వహించడం, పనుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరికల నేపథ్యంలో ఈ చర్య తీసుకోవడం జరిగిందన్నారు. తహాశీల్దార్ నీతను సస్పెండ్ చేస్తూ గురువారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. నీత స్థానంలో ముఫ్తార్ పాషాను మెట్పల్లి తహాశీల్దార్ నియమిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ హెచ్చరికల నేపథ్యంలో ఈ చర్య తీసుకోవడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది..

# ఏడో వార్డు అభివృద్ధి దేయంగా పనిచేస్తానన్న నాగబండి మధుసూదన్ గుప్తా



**మీడియా టుడే, ఆగస్టు27/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఏడో వార్డు అభివృద్ధి దేయంగా ఆలేరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొలనుపాక ఏడవ వార్డు అభివృద్ధి ప్రదాత నాగబండి మధుసూదన్ గుప్తా రాఖీ పండుగ సందర్భంగా ఏడవ వార్డు ప్రజలకు రాఖిలు, సీట్లను పంపిణీ చేసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగబండి మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ ఏడవ వార్డు అభివృద్ధి దేయంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. వాటర్ సమస్యలు, మోరీలు, సీసీ రోడ్లు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని వార్డు ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంకం సంపత్, పుల్లే రవి,సుధాకర్,చరణ్, నిర్మల,కవిత ,శ్రీవాణి,బాలమణి,శారద,వల్లాల లక్ష్మి,బాదిని విజయ,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు అనుసరిస్తున్న కార్మిక పాలసీలోపభూయిష్టం

### - తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి. సురేష్




**మహబూబ్‌నగర్. ఆగస్టు.27(మీడియా టుడే):-**

పాలకులు అనుసరిస్తున్నకార్మిక పాలసీ లోపభూయిష్టంగా కొనసాగుతుందని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ఆరోపించారు. సెప్టెంబర్ 6 7 8 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర నాలుగవ మహాసభల విజయవంతానికి గురువారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కాంట్రాక్టు కార్మికుల సన్నహక సమావేశం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-దేశ సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గం 80 ఏళ్ల స్వతంత్ర దేశంలో కూడ దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని వాపోయారు. కార్మిక వర్గం చేసిన అనేక పోరాటాల ఫలితంగా కార్మిక చట్టాలు రూపొందించిన కార్మికుల బతుకుల్లో సమూల మార్పులకు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని వాపోయారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నయా ఉదారవాద ఆర్థిక విధానాలు కార్మికుల సంక్షేమానికి మరణ శాసనాలుగా మారుతున్నాయని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దీని ద్వారా కార్మికులకు లబ్ధి చేకూరుతుందని బూటకపు ప్రచారం చేస్తుందని విమర్శించారు. 8 గంటల పని దినం హక్కులను ఉల్లంఘిస్తూ మళ్లి కార్మిక వర్గాన్ని బానిసలుగా తయారుచేసే ప్రయోగశాలగా భారతదేశంలో 12 గంటల పని విధానానికి ఆజ్యం పోస్తున్నారని మండిపడ్డారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కనీస వేతనం 26 వేలకు పెంచాలని, జాతీయ పండగ ఆర్థిక సెలవులు కార్మికులకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధనకై సెప్టెంబర్ 6న కరీంనగర్ జిల్లా కేంద్రంలో భారీ కార్మిక ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని వాటి విజయవంతానికి కార్మికులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కార్మికులు రంగన్న, అంజి, యాదయ్య,శేఖర్, జగ్గా నాయక్, వసంత, పద్మ, అంజమ్మ, వెంకటమ్మ, సరోజ,నాగలక్ష్మి, తిరుపతమ్మ, లక్ష్మమ్మ,నిరీక్షణ, కళామ్మ, నిర్మల,లక్ష్మి, అలివేల, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరేళ్ల బాలుడి ప్రశ్నలకు కూడాభయపడుతున్నారా

**మీడియాతో మాట్లాడిన చిన్నారిని పోలీసులు ఎత్తుకెళ్లడంప్రజాస్వామ్యంపై దాడి.**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత సమస్యలపై సమాధానం చెప్పాలి.**

**పెద్దకొత్తపల్లిలో ఘనంగా ఎఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభ.**

**ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర.**




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 27):**

బీహార్‌లో విద్యార్థులు, నిరుద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేపట్టిన నిరసనలో పాల్గొన్న ఆరేళ్ల బాలుడు మీడియాతో ధైర్యంగా మాట్లాడుతూ విద్యార్థులు, యువత సమస్యలపై తనకు అర్థమైన రీతిలో ప్రశ్నించడం దేశ ప్రజల దృష్టిని ఆకర్షించిందని, అలాంటి చిన్నారిని పోలీసులు నిరసన ప్రదేశం నుంచి ఎత్తుకెళ్లిన ఘటన అప్రజాస్వామికమని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తీవ్రంగా ఖండించారు. ఎఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభ ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశమోని ఆంజనేయులు అధ్యక్షతన జరిగినమహాసభల ముందు యువజన ప్రదర్శన, జెండాలు చేతబూని, విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై పోరాడుదామని, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు ఇస్తూ ప్రదర్శన జరిగింది. మహాసభల సూచికంగా యువజన సంఘ జెండాను మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. బాల్ నర్సింహా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ఒక అరేళ్ళ బాలుడు మీడియా ముందు మాట్లాడి ప్రభుత్వ దుర్మార్గాలను ప్రశ్నిస్తే కూడా ప్రభుత్వ యంత్రాంగం సహించలేని పరిస్థితి ఏర్పడటంప్రజాస్వామ్యానికి ప్రమాదకరసంకేతమన్నారు. బాలుడి చేతిలో ఆయుధం లేదని,ఉన్నది ఒక ప్రశ్న మాత్రమేనని అతని మాటల్లో హింస లేదని, తన భవిష్యత్తుపై ఆందోళన మాత్రమే ఉందన్నారు . అలాంటి చిన్నారిని పోలీసులు తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందో బీహార్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. “అరెస్ట్ చేయలేదు, భద్రత కోసమే తరలించాం” అనే పోలీసుల వివరణతో ఈ ఘటనపై తలెత్తిన ప్రశ్నలు సమసిపోవని వారు స్పష్టం చేశారు. ఒక ఆరేళ్ల బాలుడు కూడా ఉద్యోగాలు, విద్య, భవిష్యత్తుపై ప్రశ్నించే పరిస్థితి రావడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమన్నారు . పేపర్ లీకులు జరిగినప్పుడు బాధ్యులను ప్రశ్నిస్తే నేరమా? ఉద్యోగాల కోసం పోరాడితే నేరమా? యువత ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా వారిపై ముద్రలు వేయడం, కేసులు పెట్టడం, పోలీసు బలాన్ని ప్రయోగించడం మానుకోవాలని హితవు పలికారు. అలాగే సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని, యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నర్సింహా మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉపాధి, విద్య, వైద్యం, సామాజిక భద్రతను యువత హక్కులుగా అమలు చేయాలని ఈ మహాసభ డిమాండ్ చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసి ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు పేపర్ లీకులకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ నియామకాలను వేగవంతం చేసి ప్రతి ఖాళీకి స్పష్టమైన నియామక క్యాలెండర్, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, స్థానిక వనరుల ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో, ప్రకటనలు కాదని --అమలు కావాలన్నారు. శిక్షణ కాదు--ఉపాధి కావాలని, అణచివేత కాదని యువత ప్రశ్నలకు సమాధానాలు కావాలి అనే నినాదంతో ఏఐవైఎఫ్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్‌ఎండీ. ఫయాజ్ మాట్లాడుతూ నేటి యువత కేవలం ఉద్యోగం సాధించడం మాత్రమే కాకుండా, సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకునే సైద్ధాంతిక అవగాహన కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. “శాంతి,అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం” అనే ఏఐవైఎఫ్ సిద్ధాంతాన్ని యువతలో విస్తృతంగా తీసుకెళ్లి, ప్రజా సమస్యలపై చైతన్యం పెంపొందిస్తూ ఉద్యమాలను బలోపేతం చేయాలన్నారు. ఈ మహాసభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. నర్సింహా, పి. విజేయుడు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బిజ్జా శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ కె. శివ కృష్ణ, వాడల బాలపేరు, రాధాకృష్ణ, ధర్మ రాజు, యూసుఫ్, రామకృష్ణ,మధు... ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్, సంతోష్, గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి మల్లేష్, నర్సింహా, పర్వతాలు, నర్సింహా ల తో పాటు 50మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు హక్కుకు భంగం కలగనివ్వం

**ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి: పరమేశ్వర్ రెడ్డి**

**నాచారం గ్రామసభలో నూతలకంటి రాజు పిలుపు**



**మేడ్చల్ బ్యూరో, ఆగస్టు 27 (మీడియా టుడే )**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నాచారం డివిజన్‌లో నిర్వహించిన గ్రామసభలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఓటర్ల వివరాల పరిశీలన, ఓటు హక్కు పరిరక్షణపై నాయకులు, కార్యకర్తలకు సూచనలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. అర్హులైన ఒక్కరి ఓటు కూడా తొలగిపోకుండా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు ప్రత్యేక బాధ్యతతో పనిచేయాలని కోరారు. ఓటర్ల వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అర్హులైన ప్రతి ఓటరి హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూతలకంటి రాజుతో పాటు రామిరెడ్డి, రాజిరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, బండారి రఘు, సునీల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఖలీద్, శ్రీమంత్ గౌడ్, మధు గౌడ్, శంకర్ గౌడ్, సేవాదళ్ వెంకటేష్, సేవాదళ్ ఫసియుద్దీన్, అబ్రహం, టి.హెచ్. బాలరాజ్, సంతోష్ రెడ్డి, వరుణ్, సీకే భవన్, ఆటో కుమార్, హనీఫ్, రాజ శేఖర్, గద్ద క్రాంతి, బొల్లం నరేష్, పాషా, నందులాల్, తస్లీమ్, జూపల్లి రాజేష్, చందు నాయక్, జాఫర్, ఖయ్యాం, ఖలీద్ పాషా, ఎర్రుల సుజాత, ఉమ, పూర్ణిమ, నజ్మా, సనా, లక్ష్మి, షహీన్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారమే లక్ష్యం.. బీఎస్పీ బలోపేతానికి ఇబ్రహీం శేఖర్ ఏడాది ప్రస్థానం

**ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం.. క్షేత్రస్థాయి నుంచి పార్టీ నిర్మాణం**

**బూత్ స్థాయి వరకు కమిటీల ఏర్పాటు.. మహనీయుల ఆశయాల సాధనకు పిలుపు**



**మేడ్చల్ బ్యూరో, ఆగస్టు 27 (మీడియా టుడే ప్రతినిధి**

బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇబ్రహీం శేఖర్ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయింది. బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఇబ్రహీం శేఖర్ తెలిపారు. జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాలు, గ్రామాలు, డివిజన్లు, సెక్టార్లు, బూత్ స్థాయిల్లో కమిటీల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని బహుజన రాజ్యాధికార సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బానోతు రవీందర్ నాయక్, బి. ఈశ్వర్, రాష్ట్ర కార్యదర్శి శీలం అనితారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు మల్లెపోగు విజయరాజ్, అప్పారావు, ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షుడు మింద్రాల నర్సింగరావు, ఉపాధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పంగ ప్రభాకర్, నాచారం డివిజన్ అధ్యక్షురాలు మింద్రాల అనిత తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిలో పెద్ది సుదర్శన్ రెడ్డి పాత్ర మరువలేనిది

### సంతాప సభలో పెద్ది సేవలను స్మరించుకున్న పలువురు వక్తలు.



**వరంగల్ జిల్లా, ఆగస్టు 27, (మీడియా టుడే):** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధికి తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాత్ర మరువలేనిదని పలువురు వక్తలు అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు మాజీ శాసనసభ్యులు, దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాప సభ బీఆర్ఎస్ నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిటిజెన్ క్లబ్ లో పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న బీఆర్ఎస్ పట్టణ పార్టీ నాయకులు , వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వ్యాపార, వాణిజ్య , వర్తక , కార్మిక, విద్యార్థి, మహిళా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం పెద్ది సుదర్శన్ రెడ్డి అందించిన సేవలను స్మరించుకున్నారు. పేద ప్రజల కోసం విద్య, వైద్యం కోసం జిల్లా ఆస్పత్రిని , మెడికల్ కళాశాలను, పల్లె దవఖానలను, సైనిక పాఠశాల , డిగ్రీ కళాశాల, నర్సింగ్ కళాశాల, సంక్షేమ గురుకులాలు నెలకొల్పి నియోజకవర్గ అభివృద్ధికి పాల్పడ్డారు. వ్యవసారంగ అభివృద్ధి రైతుల కోసం శాశ్వత ప్రాజెక్టులు రామప్ప, రంగాయి , పాకాల చెరువులు తో శాశ్వత నీటి పరిష్కారాన్ని అందించి నర్సంపేట ను సాగునీటి రంగంలో సస్యశ్యామలంగా చేశాడని కొనియాడారు..రాజకీయ కక్షలు లేకుండా నర్సంపేట నియోజకవర్గంలో శాంతిభద్రతలను కాపాడారు.. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర రైతు డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ డివిజన్ మాజీ కోఆర్డినేటర్ తక్కలపెల్లి రవీందర్రావు, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, డివిజన్ నాయకులు లెక్కల విద్యా సాగర్ రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, మాజీ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఆడపిల్లలను వేధిస్తే కఠిన చర్యలు

### రామన్నపేట ఎస్ఐ గోపతి సతీష్ -ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో రాఖీ పండగ

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 27:రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట: ఆడపిల్లలను వేధింపులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రామన్నపేట ఎస్ఐ గోపతి సతీష్ హెచ్చరించారు. విద్యార్థినులు, యువతులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు .రాఖీ పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని కోరుతూ రామన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ గోపతి సతీష్‌తో పాటు పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి రక్షణ కోరారు.ఈ సందర్భంగా ఎస్ఐ గోపతి సతీష్ మాట్లాడుతూ మహిళలు, ఆడపిల్లల భద్రతకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఆడపిల్లలను ఎవరైనా వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులకు గురిచేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేయడానికి భయపడాల్సిన అవసరం లేదని,బాధితులకు పోలీసులు అండగా ఉంటారని పేర్కొన్నారు.మహిళలు, విద్యార్థినుల భద్రతకు భంగం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.విద్యార్థినులు కూడా అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించాలని ఎస్ఐ సూచించారు.రాఖీ పండుగ సందర్భంగా ఆడపిల్లల రక్షణ కోసం ఎస్ఎఫ్ఐ చేపట్టిన కార్యక్రమాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్,జిల్లా కమిటి సభ్యురాలు పెద్ది అక్షిత,మండల నాయకులు మహేష్, శ్రావ్య,అనూష,పల్లవి, మానస,నవదీప్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేటలో ఘనంగా తీజ్ ఉత్సవాలు



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 27(మీడియా టుడే న్యూస్ )**

బంజారా,గోర్ సమాజానికి చెందిన అత్యంత ముఖ్యమైన సంప్రదాయ పండుగ అయిన తీజ్ ఉత్సవాలు నర్సంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహంగా పాల్గొని వేడుకలను సందడిగా మార్చారు.తీజ్ పండుగ సందర్భంగా గోధుమ గింజలను నానబెట్టి మొలకలు పెంచడం బంజారా సంప్రదాయంలో ప్రధాన ఆచారం. ఈ మొలకలను ప్రత్యేకంగా అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ పాటలు పాడటం, నృత్యాలు చేయడం ద్వారా తమ సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందిస్తున్నారు.డీజే సప్పులతో, సంప్రదాయ నృత్యాలతో భారీ ఊరేగింపుగా నర్సంపేట పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తీజ్ ప్రతిమలు, మొలకలను చెరువులో నిమజ్జనం చేశారు. దీంతో పట్టణమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది.తీజ్ పండుగకు సేవాలాల్ మహారాజ్, మేరమా యాడి వంటి ఆధ్యాత్మిక విశ్వాసాలతో ప్రత్యేక అనుబంధం ఉంది. ఈ పండుగ కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాకుండా, బంజారా జాతి ఐక్యతకు, సంస్కృతి సంప్రదాయాలకు, ప్రకృతితో ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తోంది. ఆధునిక కాలంలోనూ యువతకు తమ పూర్వీకుల ఆచారాలు, సంస్కృతి గురించి అవగాహన కల్పించే వేదికగా తీజ్ పండుగ కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో వంకుడోత్ గోపాల్, లక్ష్మణ్తో పాటు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఫౌండర్ భూక్య వెంకన్న పాల్గొని తీజ్ ఉత్సవాలను విజయవంతం చేశారు.

# జగిత్యాల 46వ వార్డులో ఎస్ఐఆర్‌పై వార్డు సభ

### ఓటర్ల జాబితాలో వివరాలు సరిచూసుకోవాలి - కౌన్సిలర్ అనీస్ ఖుతేజ

**జగిత్యాల మీడియా టుడే -ఆగస్టు 27:**

జగిత్యాల మున్సిపాలిటీ ఉస్మాన్‌పురా 46వ వార్డులో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై గురువారం వార్డు సభ నిర్వహించారు. కౌన్సిలర్ అనీస్ – ఖుతేజ ఖాజా హసీబ్ ఉద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముసాయిదా ఓటర్ల జాబితా, ఓటర్ల వివరాల సవరణ, కొత్తగా అర్హులైన ఓటర్ల నమోదు, దావాలు, అభ్యంతరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ అనీస్ ఖుతేజ – ఖాజా హసీబ్ ఉద్దీన్ మాట్లాడుతూ.. వార్డులోని ప్రతి ఒక్కరూ ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు, వయస్సు, చిరునామా, ఫొటో తదితర వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. వివరాల్లో ఏవైనా తప్పులు లేదా పొరపాట్లు ఉంటే సంబంధిత ఆధారాలతో సవరణ చేసుకోవాలని తెలిపారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు పూర్తి చేసుకునే యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.అర్హత ఉన్నప్పటికీ ఓటర్ల జాబితాలో పేరు నమోదు కాకుండా మిగిలిపోయిన వారు, వివరాల్లో మార్పులు అవసరమైన వారు నిర్ణీత ఫారాలు, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. గత రికార్డులతో ఓటర్ల వివరాల అనుసంధానంలో తేడాలు ఉన్నవారు, ధ్రువీకరణ అవసరమైన వారు సంబంధిత ఆధారాలను అందించాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జూన్ 25, 2026 నుంచి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం కొనసాగుతోందని కౌన్సిలర్ తెలిపారు. ఆగస్టు 17, 2026న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేని వారు బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి లేదా ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించాలని సూచించారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16, 2026 వరకు దావాలు, అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు.జనవరి 1, 2026 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఫారం–6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, మరణించిన లేదా రెండుసార్లు నమోదైన ఓటర్ల తొలగింపునకు ఫారం–7ను వినియోగించాలని వివరించారు. మొబైల్ నంబర్, చిరునామా, ఓటరు కార్డులో మార్పులు, ఇతర సవరణల కోసం ఫారం–8 సమర్పించవచ్చని తెలిపారు. తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.వార్డు సభలో ప్రజలు ఓటర్ల జాబితాకు సంబంధించిన తమ సందేహాలను నివృత్తి చేసుకుని, అవసరమైన సవరణలు, అభ్యంతరాలపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. ప్రతి 18 ఏళ్లు నిండిన పౌరుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని నిర్వాహకులు సూచించారు.కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ దూమల రాజ్‌కుమార్, 34వ వార్డు కౌన్సిలర్ అయ్యూబ్ ఖాన్, సామాజిక కార్యకర్తలు సుల్తాన్ ఉద్దీన్ అహ్మద్, సాబిర్, జమీర్ ఉద్దీన్ అద్నాన్, బీఎల్‌ఓలు షాహీన్ సుల్తానా, రిజ్వాన బేగం, వార్డు ఆఫీసర్ రాఫే, హుస్సైన్, రాజు తదితరులు హాజరయ్యారు.



# భువనగిరి జిల్లా ఎస్ ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**మీడియా టుడే, ఆగస్టు27/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం గురువారం రోజు ఎస్ఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జెన్ జెడ్(+వల్డ)యువతతో ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కళాశాల ఆవరణలో మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు మల్లన్నని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన జెంజి యువతతో ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో పలు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నర్సింహులు,క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్,మహిళా అధ్యక్షురాలు బుద్దుల సునీత,రాష్ట్ర నాయకులు పిట్టల శంకర్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మురళి ముదిరాజ్,కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## చీకటిమామిడి గ్రామ మాజీ సర్పంచ్ మచ్చ చంద్రమౌళి గౌడ్ జయంతి



**మీడియా టుడే, ఆగస్టు27/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామం బుధవారం రోజున గ్రామ మాజీ సర్పంచ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, శ్రీ తిరుమల నాథ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చ చంద్రమౌళి గౌడ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి,గ్రామ సర్పంచ్ తిరుమణి నాగరాజు గౌడ్, చీకటిమామిడి గ్రామ మాజీ ఎంపీటీసీ మచ్చ శ్రీనివాస్ గౌడ్, వారి కుటుంబ సభ్యులు, మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

## పొన్నాల వెంకన్న కుటుంబానికి పవన్ సాయి హాస్పిటల్ ఎండీ శ్రీనివాస్ గౌడ్ ఆర్థిక సాయం



**మీడియా టుడే, ఆగస్టు27/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం లక్ష్మీదేవి కాలువ గ్రామానికి చెందిన పొన్నాల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పవన్ సాయి హాస్పిటల్ అధినేత డా. ఆలేటి శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డా. శ్రీనివాస్ గౌడ్, మృతుడి కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచిన డా. ఆలేటి శ్రీనివాస్ గౌడ్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**మీడియా టుడే, ఆగస్టు27/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం రోజు కీసరలో బొమ్మలరామారం మండలం ఖాజీపేట గ్రామానికి చెందిన కొడిమల భగవంత రెడ్డి కుమారుడు కోడిమల పాపి రెడ్డి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు. అనంతరం బొమ్మలరామారం మండలం తూంకుంట గ్రామ సర్పంచ్ డోకూరి ఐలయ్య కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

## మల్లాపురం ఓటర్ జాబితా పరిశీలన




**మీడియా టుడే,ఆగస్టు27/ఆలేరు ఆర్సీ ఇంచార్జి ఎన్ రవిందర్ రెడ్డి:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో మల్లాపురం జిపిఓ రమేష్ ఆధ్వర్యంలో ఓటరు జాబితా భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటరు జాబితాలో చేర్చి అనర్హులు జాబితాలో లేకుండా చేసేందుకు స్పెషల్ ఇంటెన్సన్ రివిజన్ లో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ ఒగ్గు సిద్ధమ్మ, జీడిమడ్ల మంజుల, పల్లెపాటి అరుణ ,వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్,సిపిఐ నాయకులు గోపి సాయిలు, బీసీ సంఘం నాయకులు కర్రె మధుపండు, వడ్లకొండ నర్సింహులు, పల్లెపాటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభ కార్యక్రమాలలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**మీడియా టుడే, ఆగస్టు27/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం వాస్తవ్యులు తుంకుంట గ్రామ సర్పంచ్ కుమార్తె సారి ఫంక్షన్, మరియు క్రాంతి కుమార్ – అపర్ణ ; హరిబాబు గౌడ్ – సంధ్యా ; తేజస్విని – సాయికుమార్ గుప్తాల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వల్లంబట్ల వేణు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్



మీడియా టుడే, ఆగస్టు27/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంబట్ల పూర్ణచంద్రరావు తమ్ముడు వల్లంబట్ల వేణు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని గురువారం రోజు పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ మరియు మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం రామ కృష్ణారెడ్డి, సర్పంచ్ రామ, తదితరులు పాల్గొన్నారు.

## బీడి కార్మికులు స్కాలర్షిప్ వినియోగం చేసుకోవాలి



**మీడియా టుడే, ఆగస్టు27/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:** కేంద్ర ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ వినియోగం చేసుకోవాలని బీడీ కార్మికుల రాష్ట్ర కోఆర్డినేటర్ అనిత తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆలేరు, కొలనుపాక లోని పాఠశాలలను సందర్శించి బీడీ కార్మికుల పిల్లలకు కామన్ సర్వీస్ సెంటర్ కి వెళ్లి కావాల్సిన దరఖాస్తు ఫారాలను సమర్పించాలని అన్నారు.ఆదాయం, ఆధార్, బీడీ కార్మికులుగా ఐడి కార్డు, ఆధార్ అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్, పాఠశాల, కళాశాల వివరాలను తీసుకొని వెళితే సరిపోతుంది అన్నారు. రెనివల్ వారికి పాత ఇన్కమ్ సర్టిఫికెట్ జత చేసే అవకాశం కల్పించారు. ప్రతి పాఠశాల, కళాశాల వారు విద్యార్థులను ప్రోత్సహించేలా చూడాలి అన్నారు. ఆలేరు నుండి కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు పటేల్ వంశి రెడ్డి ఇచ్చిన సమాచారం, విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందించారు. స్కూల్, పాఠశాల రిజిస్ట్రేషన్ లేని వారు ఆలేరు బీడీ ఆసుపత్రి నుండి పనులు పూర్తి సహకారం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిఖిల, పటేల్ వంశి రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్పుపై ఉద్యమం కొనసాగిస్తాం

### ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి.



**సూర్యాపేట, ఆగస్టు 27 (మీడియా టుడే):** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మొదటి అలైన్మెంట్లోనే జాతీయ రహదారి వెంట బుల్లెట్ ట్రైన్ను కొనసాగించాలన్న ప్రతిపాదన అమలు అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు.బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షల్లో భాగంగా గురువారం 14వ రోజు ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని, నాయకుల స్వప్రయోజనాల కోసం ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదన్నారు.లక్షల కోట్ల రూపాయలతో మంజూరైన బుల్లెట్ ట్రైన్ను లక్షలాది మంది ప్రతిరోజూ ప్రయాణించే జాతీయ రహదారి 65 (ఎన్హెచ్–65) మీదుగా కొనసాగించాల్సి ఉండగా,బుల్లెట్ ట్రైన్ అవసరం లేని ప్రాంతం వైపు మళ్లించే విధానాన్ని ప్రభుత్వం మార్చుకోవాలని సూచించారు. లేనిపక్షంలో పాలకులు ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.గత 40 రోజులుగా సూర్యాపేట, నకిరేకల్, కోదాడ, చౌటుప్పల్ ప్రాంతాల్లో బుల్లెట్ ట్రైన్ దారి మళ్లింపునకు వ్యతిరేకంగా ఉద్యమం కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే ప్రజా ఉద్యమం మరింత తీవ్ర స్థాయికి చేరుతుందని అన్నారు.ప్రజలకు అవసరమైన బుల్లెట్ ట్రైన్ను జాతీయ రహదారి వెంట కొనసాగించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆమె కోరారు.ఈ దీక్షలకు మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ నాగార్జున ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, తండు శ్రీనివాస్ యాదవ్, రమణాచారి, డేవిడ్ కుమార్, బూర వెంకటేశ్వర్లు, చలవాల నరసింహ, యాదగిరిరావు, వేల్పుల వెంకన్న, నరసింహ, జర్నలిస్ట్ కందుకూరి యాదగిరి, భయ్యా మల్లయ్య యాదవ్, వెంకన్న, తుంగతుర్తి పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్ తదితరులు సంఘీభావం తెలిపారు.ఈ దీక్షలో జ్యోతి, వెంకట చంద్ర, సైదమ్మ, రజిత, రమాదేవి, విజయలక్ష్మి, నాగమణి, కిజాబీ, లక్ష్మమ్మ, సుభద్ర, అమృతమ్మ, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపహాడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసి14 సంవత్సరాలు

**బునాది వరకే పరిమితమా!పూర్తి కావాలంటే ఇంకేన్నీ సంవత్సరాలు...పడుతుందో...?**

**ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే అయినా ప్రత్యేక దృష్టితో పూర్తి చేయించగలరా!అంటున్న గ్రామస్తులు**

**మీడియా టుడే, ఆగస్టు27/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడు గ్రామంలో తేదీ 20 – 05 – 2013 రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పల్లె పహాడ్, పారుపల్లి, సారాగాండ్లగూడెం) నిర్మాణం కోసం అప్పుడున్న ఆలేరు ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి బిఆర్జీఎఫ్ నిధుల నుంచి 3 లక్షల రూపాయలుగా అంచనా వేసి అప్పటి పాలకులు శంకుస్థాపన చేయటం జరిగింది. అయినప్పటికీ ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇప్పటివరకు పూర్తి చేయకుండా అసంపూర్తిగానే ఉండడం జరిగింది.ఈ



అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని ఇప్పుడున్నటువంటి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐల్లయ్య అసంపూర్తిగా నిలిచిపోయిన ఆరోగ్య కేంద్రాన్ని ప్రత్యేకమైనది బావించి ప్రజల ఆరోగ్యం కోసం తప్పనిసరిగా దృష్టి సారించి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా విద్యార్థులకు రాఖీల పంపిణీ



**మీడియా టుడే, ఆగస్టు27/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ 5వ వార్డులో రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని 5వ వార్డు కౌన్సిలర్ పాశికంటి సంపత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రాఖీలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పాశికంటి సంపత్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ,ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థుల్లో సోదరభావం, పరస్పర గౌరవం, ఐక్యత వంటి మంచి విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు రాఖీలు అందజేసి, వారికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. సోదర ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలను విద్యార్థులతో కలిసి నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని కౌన్సిలర్ పాశికంటి సంపత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు పేరపు ఆనంద్, బల్ల హరీష్, చింతకింది వినయ్, కొమ్ము శ్రావణ్, గోపగాని అనిల్, వడ్డెమాన్ శ్రీకాంత్, కటాకమోజు దీపక్ పాల్గొన్నారు.

## స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళ సమానత్వం దినోత్సవం

**ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు ఉంటారు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 27:రామన్నపేట,ప్రతినిధి** మహిళా సమానత్వం దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ మహిళలు పురుషులతో పాటు సమానంగా గౌరవించబడ్డప్పుడే ఆ సమాజం సుభిక్షంగా ఉంటుందని ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు ఉంటారని శాస్త్రాలు చెబుతున్నాయి కావున స్త్రీలను ఆదరించవలసిన అవసరం ఉందని అన్నారు.పోటీ ప్రపంచంలో ప్రస్తుతం పురుషులతో పాటు స్త్రీలు కూడా సమానమైన హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని,ప్రతి రంగంలో స్త్రీలు రాణిస్తున్నారని కావున స్త్రీల పట్ల ఎలాంటి వివక్షను కలిగి ఉండకుండా పురుషులతో పాటు సమానంగా స్త్రీలను కూడా చూడాలని అన్నారు.ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో ఎలాంటి వివక్షను చూపరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్. రత్న మంజుల,ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.లక్ష్మీ నీలిమ,మహిళా సాధికారత విభాగం కన్వీనర్ ఎం.అనితతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ముందస్తు సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు



**భూపాలపల్లి మీడియా టుడే ఆగస్టు 27** భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టెవాడ సురేష్ ఆధ్వర్యంలో భూపాలపల్లిలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థినులు, విద్యార్థుల మధ్య అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధాన్ని పెంపొందించడంతో పాటు, ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, సోదరభావం వంటి విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టారు.రాఖీ పౌర్ణమి ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించిన మట్టెవాడ సురేష్ మాట్లాడుతూ, రాఖీ అనేది కేవలం ఒక దారం కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, నమ్మకం, ఆప్యాయతకు ప్రతీక అని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు మానవతా విలువలను అలవర్చుకుని సమాజంలో సోదరభావాన్ని పెంపొందించేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో అన్నాచెల్లెళ్ల అనుబంధం, స్నేహభావం, పరస్పర గౌరవం మరింత బలపడేలా సందేశాన్ని అందించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు, విద్యార్థులు, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు




**మణుగూరు, ఆగస్టు 27(మీడియా టుడే):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో ఇండియా కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో నిర్వహించిన కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని, క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశంలో యువత క్రీడల్లో విస్తృతంగా పాల్గొనాలని, అంతర్జాతీయ స్థాయిలో భారత క్రీడాకారులు రాణించేలా యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఒలింపిక్ క్రీడలను దృష్టిలో ఉంచుకుని యువత క్రీడల వైపు అడుగులు వేయాలని సూచించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వాలియా మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల ప్రాధాన్యతను తెలుసుకుని, వాటిపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ బాబు, వీణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పొక్కిలి భాస్కర్రావు, డాక్టర్ అశోక్, శివకుమార్, డాక్టర్ సాంబమూర్తి, నాగిరెడ్డి, కారంశిరీష, బూర్గుల సతీష్, సోడే నవీన్, కురందుల రఘుపతి, సువర్ణ, స్నేహ, ప్రశాంతితో పాటు పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకట్రాంపురంలో గ్రామంలో ఎస్ఐఆర్ కార్యక్రమాలు



**అనంతగిరి, ఆగస్టు 27 (మీడియా టుడే)** అనంతగిరి మండల పరిధిలో వెంకట్రాంపురంలో గ్రామంలో సర్పంచ్ బొల్లికొండ జయరాజ్ అధ్యక్షతన ఎస్ఐఆర్ పక్రియ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లికొండ జయరాజ్ మాట్లాడుతూ, గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని, అర్హులైన ఏ ఒక్కరి ఓటును తొలగించకుండా జాగ్రత్త వహించాలని బిఎల్ఓలు, బి ఎల్ ఏ లకు సూచించారు. ఓటరు వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వాటిని సరిచేయాలని తెలిపారు.అలాగే మరణించిన వ్యక్తుల పేర్లు, ఇతర ప్రాంతాలకు మారిన వ్యక్తుల పేర్లు వంటి వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, ఓటరు జాబితాను సక్రమంగా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కమల్ దేవ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై లక్ష్మినారాయణ




**మీడియా టుడే, ఆగస్టు27/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు మండల కేంద్రంలోని మోత్కూర్–రాయిగిరి మెయిన్ రోడ్డు వద్ద ఆటో కార్మికులకు, విద్యార్థులకు,వివిధ గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చిన ప్రజలకు మత్తు పదార్థాలపైన, సైబర్ క్రైమ్ పైన,చైన్ స్నాచింగ్స్ పైన, చిన్నపిల్లల పట్ల, మహిళల పట్ల,ద్విచక్ర వాహనాలను మైనర్లకు ఇవ్వటం వలన జరిగే ప్రమాదాలపైన ప్రజలలో అవగాహన కల్పించిన ఎస్సై ఎన్ లక్ష్మినారాయణ, పోలీస్ కానిస్టేబుళ్లు.ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు, ఆటో కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులుగా సామల వీరయ్య..

**మీడియా టుడే ఆగస్టు 27 సారంగాపూర్**




మండల కేంద్రానికి చెందిన సామల వీరయ్యను బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్ తెలిపారు. గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఆయనను నియమించినట్లు పేర్కొన్నారు. కాగా సామల వీరయ్య మాజీ ఎంపీటీసీ సభ్యులుగా, తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తింపు పొందారు.

# గుడిబండ గ్రామంలో ఎస్ఐఆర్ కార్యక్రమాలు



**కోదాడ, ఆగస్టు 27 (మీడియా టుడే)**

కోదాడ మండల పరిధిలో గుడిబండ గ్రామంలో సర్పంచ్ మందుల నాగయ్య అధ్యక్షతన ఎస్ఐఆర్ పక్రియ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ, గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని, అర్హులైన ఏ ఒక్కరి ఓటును తొలగించకుండా జాగ్రత్త వహించాలని బిఎల్ఓలు, బి ఎల్ ఏ లకు సూచించారు. ఓటరు వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వాటిని సరిచేయాలని తెలిపారు. అలాగే మరణించిన వ్యక్తుల పేర్లు, ఇతర ప్రాంతాలకు మారిన వ్యక్తుల పేర్లు వంటి వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, ఓటరు జాబితాను సక్రమంగా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జైసింహారెడ్డి, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భూ వివరాల నమోదు తదితర ప్రక్రియలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలన



పారదర్శకంగా భూ రీ సర్వే పనులు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.... మానూర్ మండల పరిధిలోని గట్ లింగంపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను గురువారం జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న భూముల కొలతలు, హద్దుల నిర్ధారణ, భూ వివరాల నమోదు తదితర ప్రక్రియలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే పనులను ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా, పారదర్శకంగా మరియు నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భూ యజమానులకు ఇబ్బందులు కలగకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డిప్యూటీ కలెక్టర్ ప్రతిభ శేఖర్, సర్వే ల్యాండ్ ఏడీ, మానూర్ తహసీల్దార్ విష్ణు సాగర్, ఆర్ఐ శంకర్ రెడ్డి, సర్వేయర్ సుమలత, జూనియర్ అసిస్టెంట్ ఖాజా మొయినుద్దీన్, ఉప సర్పంచ్ ప్రతిభ అనిల్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో భూ రీ-సర్వే ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

# ఆదర్శ మోడల్ పాఠశాలలో రక్షబంధన్



**భూపాలపల్లి గణపురం మీడియా టుడే ఆగస్టు 27**

గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఎస్సీ ఎస్టీ బీసీ బహుజన సంఘాల ఆధ్వర్యంలో పీఎం శ్రీ ఆదర్శ మోడల్ పాఠశాలలో రాఖీ పండుగ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల సోదర భావం పెంపొందించడం కోసం రాఖీలు కట్టించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ రజక సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు పసునూటి శంకర్ మైనార్టీ మండల నాయకులు ఎండి సైదులు పాషా ఎండి బహదూర్ ఖాన్ బహుజన సంఘాల నాయకులు ఇన్చార్జి ప్రిన్సిపాల్ రజిత కనకమహాలక్ష్మి మౌనిక మంజుల పి టి మమత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ధర్నా

**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**



ఖమ్మం : రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల ధర్నా కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అస్లాం ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా:పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలి. డి ఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ఓపీస్ ను వెంటనే అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే క్లియర్ చేయాలి. ఉద్యోగులు,ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం రాష్ట్ర జేఏసీ, ఖమ్మం జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యమ కార్యక్రమాలకు తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు షేక్ సలీం, జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ ఏ. జిలానీ, అసోసియేట్ ప్రెసిడెంట్ షేక్ యాకూబ్ పాషా, వైస్ ప్రెసిడెంట్లు ఎం.ఏ. గఫర్, షేక్ సమద్, షేక్ హసీనా, సైదులు, షేక్ యాకూబ్ పాషా, సోహైల్, షేక్ సుభాని, మిరజా బేగ్ తదితరులతో పాటు మైనారిటీ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వార్డు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా టౌన్, నల్లగొండ జిల్లా మీడియా టు డే,నల్లగొండ బ్యూరో**

హాలియా మున్సిపాలిటీలోనీ 02వ వార్డులలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) మ్యాపింగ్ కాని ఽ అనామిలీస్ (పొరపాట్లు) ఉన్నటువంటి ఓటర్లకు నోటీసులు అందిన వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, కమిషనర్ కె.రవీందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ-సైదులు గార్లు హాజరయ్యారు. చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ గారి ఆదేశాలు మరియు హాలియా జిల్లా కలెక్టర్ గారి సూచనల మేరకు హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ప్రత్యేక సమగ్ర సవరణ (రాజూవఎఖుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ -- ాx=) కార్యక్రమంలో భాగంగా వార్డు సభలు సమావేశాలని వార్డులలో అధికారులు నిర్వహించారు. ఈసమావేశంలో వార్డుకు సంబంధించిన ఓటరు జాబితాను ప్రజలకు చదివి వినిపించారు. ఓటరు జాబితాలో పేర్లు, వివరాలకు సంబంధించిన ఏవైనా అభ్యంతరాలు లేదా పొరపాట్లు ఉన్నట్లయితే సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిదిద్దుకునే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో నమోదై, ఏ ఒక్క ఓటు కూడా కోల్పోకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. అదేవిధంగా నోటీసులు అందిన ఓటర్లు తేదీ 28.08.2026 నుండి 01.09.2026 వరకు ఎన్నికల అధికారి వద్దకు మీకు సంబంధించిన డాక్యుమెంట్లతో హాజరై మీ యొక్క ఓటులో ఉన్న పొరపాటులను సరిదిద్దుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఓ)లు నకిరేకంటి సైదులు, కారంపూడి సత్యనారాయణ రాజు, వర్కాల మల్లారెడ్డి,గౌస్, శ్రీనివాస్ రెడ్డి, దొరపెల్లి వెంకన్న, అక్బర్, సైదాచారి,సయ్యద్, కృష్ణ, మైను,వంశీ,యాకోబ్, పెద్దలు, పందు,మరియు వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల నేత కారింగుల అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకలలో అన్నదానం

**కోదాడ శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో ఘనంగా నిర్వహణ.**

**దివ్యాంగులతో కేక్ కట్ చేయించి, అన్నదానం చేసిన జర్నలిస్టులు..**





**కోదాడ, ఆగస్టు 27 (మీడియా టుడే)**–:

రాష్ట్ర జర్నలిస్టుల నాయకులు కారింగుల అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకలను కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్ట్ తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమ పిల్లలతో కలిసి ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల సమక్షంలో వారి చేతుల మీదుగా కేక్‌ను కట్ చేశారు. పిల్లలకు కేక్ తినిపించి వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించారు. అనంతరం ఆశ్రమంలోని వికలాంగులందరికీ ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ తోటపల్లి నాగరాజు మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సమస్యలపై, సమాజహితం కోసం కలం పట్టే జర్నలిస్టులు.. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమన్నారు. సమాజంలో ఆపన్నులను ఆదుకోవడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఈ వేడుకలు నిర్వహించడం ద్వారా అంజన్‌గౌడ్ ఆశయానికి తగినట్లుగా మంచిని చాటుకున్నారని కొనియాడారు. తోటి జర్నలిస్టుల ఆప్యాయతానురాగాల మధ్య జరిగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖ జర్నలిస్టులు కుదుముల సైదులు, సన్నీరు మురళి, నజీర్ , గంధం వెంకటనారాయణ, చెరుకుపల్లి శ్రీకాంత్, దామోదర్ , సంపత్, శ్రీనివాస్, వాసు, శేఖర్ సునీల్ , రంగా ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



**చివ్వెంల, ఆగస్టు 27 (మీడియా టుడే)**

: వికలాంగుల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. గురువారం చివ్వెంల మండలం దురాజ్‌పల్లిలో సంఘం 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. ఢిల్లీలో ఎర్రకోటపై, తెలంగాణలో గోల్కొండ కోటపై వికలాంగుడే జాతీయ జెండా ఎగరవేసే రోజు వచ్చేవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కేవలం సంక్షేమ పథకాలతో వికలాంగుల సమస్యలు పరిష్కారం కావని, నిర్ణయాలు తీసుకునే అధికార వ్యవస్థలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. దేశానికి మోడీ, రాష్ట్రానికి రేవంత్ రెడ్డే చివరి సకలాంగుల పాలకులుగా మిగిలేలా వికలాంగుల రాజ్యాధికార యుద్ధం కొనసాగిద్దాం అని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలు... రూ. 6000 పెన్షన్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ప్రత్యేక శాఖ ఏర్పాటు, అట్రాసిటీ చట్టం అమలు, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ, స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ తదితర హామీలు మూడేళ్లయినా నెరవేర్చలేదని, హస్తం పార్టీని అడ్రస్ లేకుండా చేసేందుకు శ్రేణులు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, నాయకులు పేర్ల సోమయ్య యాదవ్, మున్నా మధు యాదవ్, గుండు శ్రీనివాస్ గౌడ్, కొండ సైదులు యాదవ్, మోతె మండల అధ్యక్షులు జిల్లపల్లి శివకృష్ణ, మహిళా నాయకులు రుక్సానా క్రాంతి, భువనగిరి భద్రయ్య, శ్రీకాంత్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి,కాళేశ్వరం కాలువలకు బడ్జెట్ కేటాయించి పనులు వెంటనే పూర్తి చేసి నీరందివ్వాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**

**కొమ్మాయిగూడెం గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి**

**కాలువల పనులను తక్షణమే పూర్తి చేసి మూసీ నీటికి బదులుగా గోదావరి జలాలు అందివ్వాలి**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 27:రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి,కాళేశ్వరం కాలువల పనులకు ప్రభుత్వం వెంటనే బడ్జెట్ కేటాయించి,పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూసీ నీటికి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను ఈ కాలువల ద్వారా రైతులకు సాగునీటిగా అందించేందుకు అవసరమైన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆయన అన్నారు. కాలువల పనులు పూర్తికాకపోవడంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయాలని కోరారు. గోదావరి జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ కాలువల పనులు పెండింగ్‌లో ఉండటం వల్ల రైతులకు పూర్తిస్థాయిలో ప్రయోజనం కలగడం లేదని పేర్కొన్నారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కాలువల నిర్మాణం,మరమ్మతు పనులకు అవసరమైన నిధులు కేటాయించి, నిర్ణీత కాలవ్య వధిలో పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు బాణాల రాంరెడ్డి,అంతటి సత్తయ్య,ఎర్ర రవీందర్, ఎర్ర కాటమయ్య,పొట్ల చెరువు నాగయ్య, శానగొండ రాము,జల్లెల మల్లేశం, ఆకిటి మల్లేశం, బాణాల నవీన్ రెడ్డి,ఆకిటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కరస్‌గుత్తిలో భూ రీసర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్

**నాగలిగిద్ద, ఆగస్టు 27:**



నాగలిగిద్ద మండలం కరస్‌గుత్తి గ్రామాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం సందర్శించారు. భూ రీసర్వే కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన కలెక్టర్ రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. గ్రామంలో భూముల సర్వే జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు .రీసర్వేకు సంబంధించిన వివరాలు, పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. భూ రీసర్వేలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భూముల వివరాలను పక్కాగా నమోదు చేసి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులు, భూ యజమానులకు ఇబ్బందులు కలగకుండా సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సర్వే సమయంలో వచ్చే అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భూ రీసర్వే ద్వారా భూములకు సంబంధించిన సమస్యలకు పరిష్కారం లభించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామస్థులకు సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రీసర్వేలో సాంకేతికతను వినియోగిస్తూ ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. సర్వే పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ అంశాలపై కూడా అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రామస్థుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన వివరాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా అధికారులు భూ రీసర్వేకు సంబంధించిన నివేదికలను సమర్పించారు. రీసర్వే పురోగతిని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారుల మధ్య సమన్వయం ఉంటే పనులు వేగంగా పూర్తవుతాయని ఆయన పేర్కొన్నారు. రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి పాల్గొన్నారు. నాగలిగిద్ద తహసీల్దార్ సంగ్రాం రెడ్డి కలెక్టర్‌కు రీసర్వే వివరాలను వివరించారు. మండల విద్యాధికారి మన్మధ కిషోర్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల ఎంపీడీవో మహేశ్వర రావు కార్యక్రమానికి హాజరయ్యారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు. కలెక్టర్ పర్యటన నేపథ్యంలో అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. గ్రామంలో భూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. రీసర్వే పనులను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.

# సోదర భావానికి ప్రతీక రాఖీ పండుగ

**రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు**

**జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు రాఖీలు కట్టిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా ఆగష్టు27(మీడియా టుడే)**
రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, జి. సంపత్ రావులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.గురువారం ములుగులోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రాఖీ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఉద్యోగుల సమరభేరి

**ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దాకా పోరాటం ఆపేది లేదు**

**టి జి ఇ జె ఎ సి.. జగిత్యాల జిల్లా**



**జగిత్యాల మీడియా టుడే- ఆగస్ట్ 27**
జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టి జి ఈ జె ఎ సి రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాస్ రావు గార్ల సూచనల మేరకు టి జి ఇ జె ఎ సి జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు గార్ల ఆధ్వర్యం లో ఈరోజు మహాధర్న నిర్వహించడం జరిగింది. ఆ మహాధర్న కార్యక్రమం లో సమస్త జెఏసి నాయకులు సభ్యులు అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని వారి సమస్యలపై మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలైన సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయుట, పిఆర్సి అమలు, ఆరు పెండింగ్ డిఏలు విడుదల, పెండింగ్ బిల్లుల విడుదల, ఉద్యోగుల ఆరోగ్య పథకం పటిష్టంగా అమలు మరియు శాఖల వారీగా 64 సమస్యల పరిష్కారం వంటి ప్రధాన అంశాల మీద ఈరోజు జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీలు ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టి ఆ మేనిఫెస్టో ని ఇంతవరకు ప్రభుత్వం అమలు చేయకపోవడం చాలా శోచనీయమని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి కి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు ప్రకటించకపోవడం దాని అమలు చేయకపోవడం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుందని తెలిపారు. అదే విధంగా ఏ రాష్ట్రంలో కూడా 6 డిఏ లు పెండింగ్లో లేవు కానీ మన రాష్ట్రంలో ఉండడం దురదృష్టకరమైన విషయమని వెంటనే వాటిని ప్రకటించాలని కోరారు. పదివేల కోట్ల పెండింగ్ బిల్లులు ఉండడం వల్ల పెన్షనర్ అవస్థలు ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉందని వాళ్ళు ప్రభుత్వంలో భాగస్వామ్యమని ఇన్ని సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేశారని ఆ సేవను గుర్తించి వెంటనే పదివేల కోట్ల ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి ఆ హామీని అమలు చేయక ఆ మేనిఫెస్టో ను అవమానపరుస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు వారి పెండింగ్ డిమాండ్లను పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. తదుపరి జిల్లా కలెక్టర్ గారికి ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందించారు. ఈ మహా ధర్నా లో టీజీ జెఏసి కో చైర్మన్లు ఎండి. వకీల్, ఊకంటి అమరేందర్ రెడ్డి, బోయినపల్లి ఆనంద రావు, భైరం హరికిరణ్, తుంగూరి సురేష్, హరి అశోక్ కుమార్, కారబూజ రవీందర్, రవీందర్ రెడ్డి, గవర్దన్, గంగారాజం, అత్తినేని శ్రీనివాస్, యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, శివరామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ రెడ్డి, బోగ రమేష్, రాంచంద్రం, కొలిచాల రవీందర్, వేల్పుల స్వామి, నునవత్ రాజు, ఎంపీడీవో రమాదేవి, ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి, మహమూద్, సాహెద్ బాబు, రవి చంద్ర, రవీందర్, రవి కుమార్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, హన్మంత రెడ్డి, మధుకర్, సునీత్, హరి ప్రసాద్, రాజశేఖర్, శ్రీనివాస్, శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్, గణేష్, రాములు, వంశీదర్ రెడ్డి, సంతోష్, మమత, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి, శ్రీలత, దివ్య, రుక్మిణి, పద్మావతి, ముజాహిద్ ఖాన్, ఆనంద్, రాజ్ కుమార్, వెంకట రమణ, రవి, గంగా జామున, సురేఖ, నాల్గవ తరగతి ఉద్యోగుల అధ్యక్షురాలు అరుణ, నారాయణ, సతీష్, సృజన, విజయ, భవాని, శేఖర్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనిధి, మధుకర్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు



# పరిశ్రమల అనుమతుల్లో ఎలాంటి జాప్యం ఉండొద్దు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ -అనుమతుల ప్రక్రియలో సాంకేతిక సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలి**

**తిరస్కరించిన దరఖాస్తులకు స్పష్టమైన కారణాలు ఉండాలి**

**రూ. 2.58 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం**

**టీజీ ఐపాస్ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతుల మంజూరులో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి టీజీ ఐ-పాస్ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో కలిసి పరిశ్రమల స్థాపనకు సంబంధించిన దరఖాస్తులు, అనుమతుల మంజూరు,పారిశ్రామిక ప్రోత్సాహకాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను నిర్ణీత గడువు లోగా మంజూరు చేయాలని, అనుమతుల ప్రక్రియలో అనవసర జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గత సమావేశం నుంచి 28 కొత్త యూనిట్లు 64 రకాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోగా,వాటిలో 32 అనుమతులను నిర్ణీత సమయంలో మంజూరు చేసినట్లు తెలిపారు.అనుమతుల మంజూరులో సాంకేతిక సమస్యలు తలెత్తితే సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఏదైనా దరఖాస్తు అనుమతిలో జాప్యం జరిగితే అందుకు గల కారణాలను తప్పనిసరిగా లిఖిత పూర్వకంగా నమోదు చేయాలని ఆదేశించారు.అనుమతి మంజూరుకు అవసరమైన అదనపు సమాచారం, వివరణలు లేదా ప్రశ్నలను దరఖాస్తుదారులకు స్పష్టంగా లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. తిరస్కరించే దరఖాస్తుల విషయంలో కూడా తగిన, స్పష్టమైన కారణాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు అందినట్లయితే వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రూ. 2.58 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం డీఐపీసీ సమావేశంలో మొత్తం 22 యూనిట్లకు వివిధ పారిశ్రామిక ప్రోత్సాహకాల క్రింద రూ. 2,58,18,743 మంజూరుకు ఆమోదం లభించింది.పెట్టుబడి సబ్సిడీ క్రింద ఎస్టీ కేటగిరీకి చెందిన 8 యూనిట్లకు రూ.1,83,27,581, ఎస్సీ కేటగిరీకి చెందిన 8 యూనిట్లకు రూ. 69,13,112, ఓసీ కేటగిరీకి చెందిన 2 యూనిట్లకు రూ. 2,72,232 ప్రోత్సాహకాలకు ఆమోదం తెలిపారు.వడ్డీ క్రింద ఎస్టీ కేటగిరీకి చెందిన 2 యూనిట్లకు రూ.1,21,509, పవర్ కాస్ట్ క్రింద ఓసీ కేటగిరీకి చెందిన 2 యూనిట్లకు రూ.1,84,309 ప్రోత్సాహకాలకు ఆమోదం లభించింది.పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను అర్హులైన పారిశ్రామికవేత్తలకు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమల అనుమతుల ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ పారిశ్రామికవేత్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జీఎం ఇండస్ట్రీస్ ప్రవీణ్ కుమార్, ఎల్డీఎం రవి ప్రసాద్, ఆర్టీఓ శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, ఇండస్ట్రీస్ ఏడి నకుల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాను అభివృద్ధి వెలుగులతో విరాజిల్లేలా కృషి చేయాలి

**ఆరు నెలల్లో రహదారుల అభివృద్ధి పనులను పూర్తి చేయాలి - అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా ఆగష్టు27(మీడియా టుడే)**
వెనుకబడిన ములుగు జిల్లాను అభివృద్ధి వెలుగులతో విరాజిల్లేలా అధికారులు చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు.గురువారం ములుగులోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఇంజనీరింగ్ శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నీటిపారుదల, రహదారులు- -భవనాలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ నీటిసరఫరా, జాతీయ రహదారులు, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, తెలంగాణ వైద్య సేవలు--మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, విద్యా--సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, పర్యాటక శాఖల పరిధిలో కొనసాగుతున్న పనులను శాఖలవారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టాల్సిన నూతన అభివృద్ధి పనులను గుర్తించి, సంబంధిత ప్రాజెక్టులకు సమగ్ర అంచనాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల పురోగతికి సంబంధించిన వివరాలను శాఖలవారీగా నమోదు చేయాలని సూచించారు.అభివృద్ధి పనుల అమలులో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, పనులను సకాలంలో పూర్తి చేయని గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్ష సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.రామప్ప--లక్నవరం గ్రావిటీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను నిరంతరం రామప్ప సరస్సుకు తరలించే సాధ్యాసాధ్యాలను వెంటనే పరిశీలించాలని సూచించారు. రామప్ప సరస్సు నుంచి ములుగు నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లకు నీటిని తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలను రూపొందించాలన్నారు.రామప్ప ప్రాంతంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతోపాటు నూతన పర్యాటక అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.మేడారం జాతర ప్రాంతంలో జంపన్నవాగు సుందరీకరణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. మేడారంలో నూతనంగా నిర్మించనున్న అతిథిగృహాన్ని రెడ్డిగూడెం ప్రాంతంలోని గుట్టపై నిర్మించే అవకాశాలను పరిశీలించాలన్నారు.మేడారం రింగ్‌రోడ్డు ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కర ఘాట్ వరకు రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో కొనసాగుతున్న రహదారుల అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేడియం నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మల్లూరు ప్రాంతంలో నూతన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల, నర్సింగ్ కళాశాలతోపాటు జిల్లాలో కొనసాగుతున్న ఇతర భవన నిర్మాణ పనులను నిర్ణీత సమయంలో, నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు విధి నిర్వహణను బాధ్యతగా భావిస్తూ ఉత్తమ పనితీరుతో ప్రజల ప్రశంసలు పొందాలని మంత్రి సూచించారు.అనంతరం మంత్రి సీతక్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, జిల్లాలోని పాఠశాల భవనాల నిర్మాణ పురోగతిపై సమీక్షించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.గోదావరి జలాలు ఈ ప్రాంతం నుంచి అనేక ప్రాంతాలకు తరలిపోతున్నప్పటికీ, స్థానికంగా సాగునీటి సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలతో, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కోసం సుమారు రూ.200 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.రామప్ప--లక్నవరం అనుసంధాన పనులు, పొట్లాపూర్ ఎత్తిపోతల పథకం, రామచంద్రాపురం--మల్లంపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్న, చేపట్టబోయే పనుల పురోగతితోపాటు వాటికి అవసరమైన భూసేకరణ ప్రక్రియపై సమీక్షించినట్లు తెలిపారు.
రామప్ప సరస్సును నింపడం వల్ల పరిసర ప్రాంతాల్లోని భూములు ముంపునకు గురవుతున్న నేపథ్యంలో అవసరమైన భూసేకరణ చేపట్టి, బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.నీటిపారుదల శాఖ పరిధిలో అవసరమైన ఘాట్ల నిర్మాణంతోపాటు పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని సూచించినట్లు వెల్లడించారు.కొన్ని కార్యాలయాల్లో అధికారులు సక్రమంగా విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అధికారులు నిర్ణీత సమయానికి విధులకు హాజరుకావాలని, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు మంత్రి సీతక్క తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకుఎల్నినోకరువుప్రత్యామ్నాయ పంటలసాగు పై రైతుశిక్షణ

**గణపురం మండలవ్యవసాయ అధికారి దేశ బోయిన ఐలయ్య**





**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే ఆగస్టు 27**
గణపురం మండలం మైలారం గ్రామంలోఎల్నినో ప్రభావంతోకరువు పరిస్థితుల్లో పంటల సాగు, సమీకృత పంటల సాగు, ప్రస్తుత పంటల్లో చేపట్టాల్సిన ఆచరణాత్మక పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) బీటీవీ భూపాలపల్లి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి ఐలయ్య మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు ఎకరానికి 8 నుంచి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను ఇసుకలో కలిపి చల్లుకోవాలని సూచించారు. అలాగే పత్తి పంటలో రసం పీల్చే పురుగులైన పచ్చదోమ, తెల్లదోమ నివారణకు ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మిల్లీలీటర్లను ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి ఐలయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణ్ , గ్రామ సర్పంచ్ సమ్మయ్య, ఉప సర్పంచ్ రైతులు పాల్గొన్నారు

# ఇంచెంచెరువుపల్లిలో ఘనంగా లంబడీల 'తీజ్' ఉత్సవాలు



**ములుగు జిల్లా ఆగస్టు 27 (మీడియా టుడే )**
గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే లంబడీల అతి పెద్ద పండుగ 'తీజ్' ఉత్సవాలు ఇంచెంచెరువుపల్లి గ్రామంలో గురువారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. గ్రామ సర్పంచ్ సపావత్ ఇస్రా నాయక్, ఉప సర్పంచ్ సరితా రాజు మరియు కుల పెద్దల సమక్షంలో ఈ వేడుకలు ఎంతో వేడుకగా నిర్వహించబడ్డాయి. తండాలలోని లంబడీ యువతులు, గిరిజనులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఈ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.పండుగ సందర్భంగా తండాలోని ఆడపడుచులు గోధుమ నారుతో తయారు చేసిన తీజ్ బుట్టలను తలపై పెట్టుకుని, లంబడీ సాంప్రదాయ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, తండా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని భవాని మాత, సేవాభాయ్ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో తీజ్ నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.సర్పంచ్ సపావత్ ఇస్రా నాయక్, ఉప సర్పంచ్ సరితా రాజులతో పాటు గ్రామానికి చెందిన కుల పెద్ద మనుషులు, గిరిజన నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ఉత్సవంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# కాటాపూర్ పీహెచ్‌సీలో ఐటీడీఏ పీఓ ఆకస్మిక తనిఖీ



**ములుగు జిల్లా కాటాపూర్ ఆగస్టు27(మీడియా టుడే)**

తాడ్వాయి మండలం కాటాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ లెనిన్ వత్సల్ టోప్పో ఐఏఎస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వార్డులోని ఇన్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, ప్రతిరోజూ చేరుతున్న రోగుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వార్డును పరిశుభ్రంగా, చక్కగా నిర్వహించాలని సూచించారు. రోగుల సహాయకులతో మాట్లాడి వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా, వైద్య సేవలు ఎలా అందుతున్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణకు నివాస ప్రాంతాల్లో ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రేయింగ్ (×=ూ) కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. మందుల నిల్వ గదిని పరిశీలించిన పీఓ మందుల తయారీ, గడువు తేదీలను తనిఖీ చేశారు. మందులను సక్రమంగా వేరు చేసి, స్వీకరణ, పంపిణీ స్టాక్ వివరాలను రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, విధుల సమయంలో సమయపాలన పాటిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఫార్మసీని తనిఖీ చేసి రోగులకు మందుల పంపిణీ విధానాన్ని పరిశీలించారు. మందులు అందించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు రోగుల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ సందర్భంగా డాక్టర్ స్నిగ్ధ, ఎంఎల్‌హెచ్‌పీ, ఆరోగ్య విస్తరణ అధికారి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకలాయి తండాలో తీజ్ వేడుకలు



**నారాయణఖేడ్:**

ఖేడ్ మండలం ఆకలాయి తండాలో గురువారం తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏటా వర్షాకాలంలో తీజ్ వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్, టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ సందర్శించి తండాలోని భవానీమాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తీజ్ వేడుకలను తిలకించారు. తండా పెద్దలు సంప్రదాయబద్ధంగా నాయకులను సన్మానించారు. తీజ్ ఉత్సవాలను సంప్రదాయ బద్ధంగా మూడు సంవత్సరాలుగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా వివాహం కాని యువతులు తమకు మంచి భర్త రావాలని, భవిష్యత్తు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోగా తడా వాసులు పాడి పంటలు సమద్ధిగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమద్ధిగా పండాలని కోరుకుంటారు. యువతులు, మహిళలు పండగ సందర్భంగా సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ సురేష్ నాయక్, మాజీ సర్పంచి మారుతి నాయక్, చాప్టా(కె) ఉప సర్పంచ్ బస్వరాజ్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నా సక్సెస్

## డీఏలు ఇవ్వకుంటే- ఉద్యమం ఉధృతం

**నిజామాబాదు ఆగష్టు 27 (మీడియా టుడే ప్రతినిధి):**




ఉద్యోగుల హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది ఆరు డీఏలు వెంటనే విడుదల చేయాలి.. రెండో పీఆర్సీ అమలు చేయాలి సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి.. పెండింగ్ బిల్లులకు నెలకు రూ.2 వేల కోట్లు చెల్లించాలి నిజామాబాద్ లో టీజీఈజేఏసీ మహాధర్నా.. భారీగా తరలివచ్చిన ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగులుఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపిస్తూ టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగులు కదం తొక్కారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ గురువారం నిజామాబాద్ ధర్నాచౌక్ లో భారీ మహాధర్నా నిర్వహించారు. జిల్లా ఛైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనకు జిల్లాలోని వివిధ శాఖల ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ధర్నాచౌక్ ఉద్యోగుల నినాదాలతో మార్మోగింది. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆరు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లుల చెల్లింపునకు ప్రతినెలా రూ.2 వేల కోట్లు కేటాయించాలని కోరారు. జీతభత్యాలకు సంబంధించిన బకాయిలను పెండింగ్లో ఉంచడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ రద్దు..ఓపీఎస్ అమలు చేయాలి ఉద్యోగుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని టీజీఈజేఏసీ డిమాండ్ చేసింది. పదవీ విరమణ అనంతరం ఉద్యోగులకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం.. పెన్షన్ విషయంలో అనిశ్చితి నెలకొల్పడం సరికాదని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల జీవితకాల సేవలకు తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. డీఏలు,పీఆర్సీ, పెండింగ్ బిల్లులు, ఓపీఎస్ వంటి అంశాలపై ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నాయకులు మండిపడ్డారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా మాటలతో కాలం వెళ్లదీయడం ఇక సాధ్యం కాదన్నారు. ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగుల సహనాన్ని ప్రభుత్వం పరీక్షించవద్దని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మహాధర్నాలో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని టీజీఈజేఏసీ నాయకులు హెచ్చరించారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు.

# వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గంను ప్రకటించిన ఎమ్మెల్యే : కుంభం



**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 27**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ను గురువారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా వలిగొండ పట్టణానికి చెందిన బత్తిని సహదేవ్ గౌడ్ ఉపాధ్యక్షులుగా శనిగారపు పాండు, గంధ మల్ల నరసింహ, ప్రధాన కార్యదర్శులు గా మామిడి సత్తిరెడ్డి, దండెం సరిత, గంగాపురం సాయిబాబా, సూదిని రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శులుగా బుగ్గ వెంకటేశం, గంగాపురం సంధ్యారాణి, కసర బోయిన నరసింహ, బండారి అనిత, కళ్లెం బాల శంకర్ గౌడ్, రేకల బాలరాజ్ గౌడ్, ప్రకటించారు. కార్యవర్గ సభ్యులుగా ఏర్పుల యాదయ్య, ఎమ్మె నవ్య, ఎడవెల్లి మల్లేశం, జక్కుల శోభ రాణి, దండ మల్లికార్జున్, మాదాసు రాణి, కీసరి మహేందర్ రెడ్డి, కందుల నరేష్, కళ్లెం రాములు ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని పేదలకు అందుతున్న ప్రతి పథకాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం సాగునీటి కాలువల విషయంలో నిర్లక్ష్యం చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ వ్యాప్తంగా సాగునీటి కాలువలకు ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలను నిధులు మంజూరు చేసి సాగునీరు అందించే ప్రక్రియను చేపట్టిందని అన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ నియామక పత్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సహదేవ్ గౌడ్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు వలిగొండ సింగిల్ విండో చైర్మన్ గరిసె రవి వలిగొండ ముద్దాపురం గ్రామాల సర్పంచులు కుంభం వెంకట పాపిరెడ్డి సామ రాం రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని లింగయ్య గంగాపురం సతీష్ రైతు సంఘం నాయకులు నరేందర్ రెడ్డి గూడూరు శ్రీధర్ రెడ్డి గుండు దానయ్య కాసుల వెంకన్న గౌడ్ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త రాధారపు రమేష్ ఎమ్మె లింగస్వామి ఉలిపే మల్లేశం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 29న మారెళ్లపాడుకు మంత్రులు

## - ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల ఏళ్ల నిరీక్షణకు తెర..

**అశ్వాపురం,ఆగస్టు 27(మీడియా టుడే)**

అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 29న రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా పథకం ప్రారంభం కానున్న నేపథ్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కార్యక్రమానికి హాజరుకానున్నారు. 24,415 ఎకరాలకు సాగునీటి ప్రయోజనం..మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా అశ్వాపురం మండలంలోని చెరువులు, కుంటలకు గోదావరి జలాలు అందనున్నాయి. లెఫ్ట్ కెనాల్ ద్వారా అధికారికంగా 4,266 ఎకరాలకు, అదనంగా 3,734 ఎకరాలకు కలిపి సుమారు 8 వేల ఎకరాలకు సాగునీటి ప్రయోజనం కలగనుంది. రైట్ కెనాల్ ద్వారా అధికారికంగా 11,915 ఎకరాలకు, అదనంగా సుమారు 4,500 ఎకరాలకు నీరు అందే అవకాశం ఉంది. రెండు కెనాళ్లు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తే మొత్తం సుమారు 24,415 ఎకరాలకు సాగునీటి ప్రయోజనం చేకూరనుంది. దీంతో రైతులకు రెండు పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పడి వ్యవసాయ రంగానికి మరింత భరోసా లభించనుంది. రాజకీయాలకు అతీతంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...ఎన్నో ఏళ్లుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల కల సాకారం అవుతున్న తరుణంలో ప్రారంభోత్సవాన్ని రాజకీయాలకు అతీతంగా విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రైతుల పొలాలకు గోదావరి జలాలు చేరే ఈ కార్యక్రమం అశ్వాపురం మండల



రైతాంగానికి కీలక ఘట్టమని ఆయన అన్నారు. రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్..మంత్రుల పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి బీజీ కొత్తూరు హెలిపాడ్, మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం కెనాల్, సభా స్థలాన్ని పరిశీలించారు. హెలిపాడ్, సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పార్కింగ్, భద్రత, ఇతర అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మంత్రుల పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. 24 గ్రామపంచాయతీల పరిధిలో 68 గ్రామాలకు ప్రయోజనం...మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా అశ్వాపురం మండలంలోని 24 ల పరిధిలోని 68 గ్రామాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా



ప్రయోజనం కలగనుంది. చెరువులు, కుంటలకు నీరు చేరడంతో సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు భూగర్భజలాలు మెరుగుపడే అవకాశం ఉంది. సాగునీటి లభ్యత పెరగడం వల్ల వర్షాధార సాగుపై ఆధారపడే పరిస్థితి తగ్గి పంటల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయంతో పాటు మత్స్య సంపద, గ్రామీణ ఉపాధి, స్థానిక వ్యాపారాలకు కూడా ఈ పథకం ఊతమిస్తుందని పేర్కొన్నారు. రైతుల జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది..మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభంతో తుమ్మలచెరువు ఆయకట్టు రైతులకు సాగునీటి భద్రత మరింత మెరుగుపడనుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గోదావరి జలాలు చెరువులు, కుంటలకు చేరడంతో వ్యవసాయ రంగం బలోపేతమై గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ నెల 29న జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో అశ్వాపురం మండల రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

# పట్టణ ప్రాంతాలతో సమానంగా విలీన గ్రామాలను అభివృద్ధి

**రూ.8 కోట్ల 50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా బండారుపల్లి ఆగష్టు27(మీడియా టుడే)**

పట్టణ ప్రాంతాలతో సమానంగా ములుగు మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలను అభివృద్ధి చేసి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ములుగు పురపాలక సంఘం నిధులతో విలీన గ్రామాల్లో చేపట్టనున్న రూ.8 కోట్ల 50 లక్షల అభివృద్ధి పనులకు మంత్రి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు. బండారుపల్లి గ్రామంలో రూ.5 కోట్ల 50 లక్షలు, జీవంతరావుపల్లి గ్రామంలో రూ.3 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అంతర్గత రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విలీన గ్రామాల ప్రజలకు పట్టణ స్థాయి సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గడువులో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులు, గుత్తేదారులను మంత్రి ఆదేశించారు. పనుల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ,స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఒంటరి మహిళ డబ్బా కొట్టుపై మున్సిపల్ అధికారుల ప్రతాపం



**కోదాడ, ఆగస్టు 27 (మీడియా టుడే)-:**

కోదాడ పట్టణంలో వేలాది డబ్బా కొట్లు ఉండగా...ఒక ఒంటరి మహిళకు చెందిన చిన్న డబ్బా కొట్టును మున్సిపల్ అధికారులు తొలగించడంపై తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. యాదవ్ నగర్‌కు చెందిన గంధం కనకమ్మ భర్త 28 సంవత్సరాల క్రితమే మృతి చెందారు. అప్పటి నుంచి చిన్న డబ్బా కొట్టు నిర్వహించుకుంటూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అయితే... మున్సిపల్ అధికారులు ఒక్కసారిగా తన డబ్బా కొట్టును తొలగించారని కనకమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో బస్టాండ్, టీటీడీ కల్యాణ మండపం, వెంకటేశ్వర థియేటర్ పక్క సందులు, ప్రధాన రహదారుల వెంట అనేక డబ్బా కొట్లు ఉన్నప్పటికీ... తన కొట్టుపైనే అధికారులు చర్యలు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. తాను ఎలాంటి రాజకీయ కక్షలకు సంబంధించిన వ్యక్తిని కాదని... భర్త చనిపోయినప్పటి నుంచి ఈ చిన్న డబ్బా కొట్టునే నమ్ముకుని జీవిస్తున్నానని కన్నీటి పర్యంతమయ్యారు. తనకు న్యాయం చేయాలని, జీవనాధారమైన డబ్బా కొట్టును తిరిగి ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని మున్సిపల్ అధికారులను కోరారు. అయితే డబ్బా కొట్టు తొలగింపునకు సంబంధించి మున్సిపల్ అధికారులు నాకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని అన్నారు.. మున్సిపల్ అధికారులు స్పందించి... ఈ చర్యకు గల కారణాలను స్పష్టం చేసి, తన జీవనాధారం కోల్పోయిన ఒంటరి మహిళకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# సమాజాభివృద్ధికి జర్నలిస్టులే కీలకం

## తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా -రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి..



**నారాయణఖేడ్, ఆగస్టు 27:**
సమాజ అభివృద్ధికి జర్నలిస్టుల పాత్రని కీలకమని తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని కార్తికేయ రెస్టారెంట్ లో ఏర్పాటుచేసిన టిడబ్ల్యూజేహెచ్ 143 సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తో కలిసి పాల్గొని మాట్లాడారు.ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది. రైతుల,విద్యార్థుల,నిరుద్యోగం, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు వంటి అనేక విషయాలను జర్నలిస్టులే వెలుగులోకి తీసుకువస్తారన్నారు.జర్నలిజాన్ని ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం అని అంటారు. ఎందుకంటే ప్రజలకు సరైన సమాచారం అందించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో జర్నలిస్టులు సహాయపడతారన్నారు. కానీ ప్రస్తుతం జర్నలిస్టులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని అట్టి సమస్యలు పరిష్కరించడంలో టిడబ్ల్యూజేహెచ్ 143 ఎల్లప్పుడు ముందుంటుందని చెప్పారు. నారాయణఖేడ్ లో ఇండ్ల నిర్మాణ బిల్లులకు సంబంధించి త్వరలోనే ఎంపీ,ఎమ్మెల్యేతో మాట్లాడి జర్నలిస్టులకు బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణు వర్దన్ రెడ్డి టీయూడబ్ల్యూజ్జ ఉమ్మడి మెదక్ జిల్లా జనరల్ సెక్రటరీ యాదగిరి గౌడ్ టీయూడబ్ల్యూజ్జ రాష్ట్ర కమిటీ సభ్యుడుశ్రీధర్ గౌడ్,పరుశురామ్,రాము జిల్లా నేతలు, నారాయణఖేడ్ అధ్యక్షులు అమృత్, ఉపాధ్యక్షులు పరమేష్, జనరల్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, సంఘం బాధ్యులు పాల్గొన్నారు

# ఓటరు జాబితాను సరిచూసుకోవాలి

## ఎస్ఐఆర్ గ్రామసభలో పాల్గొన్న ఎమ్మార్వో సరిత

**మర్కూక్ ఆగస్టు 27మీడియా టూ డే**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని 16 గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) లో భాగంగా గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో సరిత ముఖ్య అతిథిగా హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియ ఆవశ్యకతను వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి డ్రాఫ్ట్ ఓటరు జాబితాను బహిరంగంగా చదివి వినిపిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉన్న పేర్లను సరి చూసుకోవాలని కోరారు.01-10-2026 నాటికి 18 ఏళ్లు నిండిన వారు కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని,జాబితాలో తప్పులు ఉంటే సవరణకు ,మరణించిన,నివాసం మారిన వారి పేర్ల తొలగింపు పై సెప్టెంబర్ 16వ తేదీ లోపు సంబంధిత పత్రాలు జతపరిచి సవరణ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు గ్రామ పంచాయతీ కార్యదర్శులు వార్డు సభ్యులు ,రెవెన్యూ సిబ్బంది,నాయకులు గ్రామ ప్రజలు,ఓటర్లు తదితరులు



# దివ్యాంగుల పెన్షన్ల గడువు మరో నెల పెంచాలి- RVP

### ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 వేలు పెన్షన్ అమలు జేయాలి



**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 27.**
గత నాలుగు సంవత్సరాల నుండి దివ్యాంగులు పెన్షన్ కోసం వేచి ఉన్నారని ఇప్పుడు కేవలం 15 రోజుల గడువు ఇవ్వడం సమంజసం కాదని రాష్ట్రీయ వికలాంగ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇసాక్ అలీ ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ల కోసం ఆ దరఖాస్తు గడువును మరో నెల పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చాలా మంది దివ్యాంగులు అనేక కారణాలతో దరఖాస్తులు చేయలేకపోయారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కనీసం సెప్టెంబర్ 30 వరకు గడువు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 వేల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన పెన్షన్ సెప్టెంబర్ నెల నుంచే అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.

# టీచర్లపై దాడికి యత్నం కేసు నమోదు చేసిన పోలీసులు



నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 27.
టీచర్లపై దాడికి యత్నించిన ఘటనలో పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. ఈ ఘటన నిజామాబాద్? నగరంలోని రెండో టౌన్? పరిధిలో గురువారం చోటు చేసుకుంది.రెండో టౌన్? ఎస్?హెచ్?వో యాదగిరి గౌడ్? తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నగరంలోని గర్ల్స్ స్కూల్?లో గురువారం ఉదయం పదో తరగతి విద్యార్థిని ఛాతిలో నొప్పి రావడంతో ఉపాధ్యాయులు వెంటనే స్పందించి 108లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ఈ క్రమంలో టీచర్లు నిర్లక్ష్యం చేశారని ఆరోపిస్తూ విద్యార్థిని మేనమామ, మేనబావలు టీచర్లపై దుర్భాషలాడారు. వారి విధులకు ఆటకం కలిగించారు. చెప్పుతో కొడతామని టీచర్లకు బెదిరించడంతో వారు రెండో టౌన్?లో ఫిర్యాదు చేశారు.దీంతో విచారించిన పోలీసులు అమ్మాయి బంధువులు పాల్ ఫిలిప్,దాస్, ఎబినేజర్?పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మొగిలి మహాలక్ష్మి ఆలయంలో చోరీ

## రూ.80 వేల నగదు అపహరణ

తానూర్, ఆగస్టు 27:



తానూర్ మండలం మొగిలి గ్రామంలోని ప్రముఖ మహాలక్ష్మి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోకి ప్రవేశించిన దుండగులు హుండీని పగులగొట్టి అందులోని సుమారు రూ.80 వేల నగదును అపహరించారు.గురువారం ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు హుండీ ధ్వంసమై ఉండటాన్ని గుర్తించి గ్రామస్థులకు, పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న తానూర్ ఎస్సై జుబేర్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆలయంలోని పరిసరాలను పరిశీలించి చోరీకి పాల్పడిన దుండగులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై జుబేర్ గ్రామస్థులకు భరోసా ఇచ్చారు.

# ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### - పార్టీ ప్రెసిడెంట్ అనంత లక్ష్మారెడ్డి



**మహబూబ్‌నగర్. ఆగస్టు27(మీడియా టుడే):-**
రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పార్టీ ప్రెసిడెంట్ అనంత లక్ష్మారెడ్డి గురువారం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ మరియు కంప్యూటర్ శిక్షణ పై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు ఎంతగానో తోడ్పాటు చేస్తున్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. పండుగ యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేసి రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అధ్యక్షుడు భగవంతు రెడ్డి. మండల విద్యాధికారి జనార్ధన్, పార్టీ నాయకులు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అన్నాభావూ సాఠే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి: సర్పంచ్ గంగాసాగర

**తానూర్, ఆగస్టు 27():**



మండలంలోని హిప్నెల్లి గ్రామంలో డాక్టర్ అన్నాభావూ సాఠే 106వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ చంద్రే గంగాసాగర - శివరాం, సాఠే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తన సాహిత్యంతో సామాజిక చైతన్యానికి, శ్రామిక వర్గాల హక్కుల కోసం బాటలు వేసిన మహనీయుడు సాఠే అని కొనియాడారు,ఆయన చూపిన బాటలో పయనిస్తూ సామాజిక సమానత్వానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు,?ఈ వేడుకల్లో ఉపసర్పంచ్ గంగాధర్, కార్యదర్శి అబ్దుల్ అజీజ్, వార్డు సభ్యులు రాజు, కల్పనా ఉమాకాంత్, లక్ష్మణ్ పటేల్, ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షుడు సాహెబ్ రావు, నాయకులు శశి రావు, ఆడేల్లు, లక్ష్మణ్, సాయినాథ్, గ్రామ పెద్దలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

**నిజామాబాదు ఆగష్టు 27 (మీడియా టుడే ప్రతినిధి**




:రాఖీ పండుగను పురస్కరించుకుని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయానికి చెందిన సిస్టర్స్ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ను మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు.ఈ సందర్భంగా సిస్టర్స్ పోలీస్ కమిషనర్ కి రాఖీ కట్టి, రక్షాబంధన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో శాంతి,భద్రత, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించడంలో పోలీస్ శాఖ చేస్తున్న సేవలను వారు అభినందించారు. రాఖీ పండుగ సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీక అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సిస్టర్స్ పోలీస్ కమిషనర్ కి రాఖీ కట్టి,ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా బ్రహ్మ కుమారి సిస్టర్స్ వనజ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వాణినికేతన్ హైస్కూల్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 27**



మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థినీలు ఉపాధ్యాయులకు రాఖీలు కట్టారు. ఫ్యాక్స్ చైర్మన్ వెంకట రమణారెడ్డి, తాసిల్దార్ రాచకట్ల సురేష్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మామిడి రాజు తో పాటు పాలకవర్గ సభ్యులకు. పోలీస్ స్టేషన్లో ఎస్సై ఉపేంద్ర చారి తో పాటు సిబ్బందికి. ముస్కాన్ పేట సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు.ప్రభుత్వ ఆసుపత్రిలో, సహకార బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంకులలో అధికారులకు విద్యార్థినిలు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా రాఖీలు కట్టడం యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముకుంట శ్రీనిధి. ఉపాధ్యాయునీలు రేణుక, సుమంగళి, శోభ, కళ్యాణి, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, రేణుక, జలజ, శాంత, పద్మ, సునీత, స్వాతి, ఉషారాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, రాజు, తిరుపతి లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

# రాఖీలకు భలే గిరాకీ

### రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని కిక్కిరిసిన నారాయణఖేడ్ పట్టణం

### సోదర--సోదరీమణుల ఆత్మీయ బంధానికి ప్రతీక రాఖీ పండుగ



**నారాయణఖేడ్:** రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని నారాయణఖేడ్ పట్టణం జనసంద్రంగా మారింది. రాఖీలు, స్వీట్లు, పండుగ సామగ్రి కొనుగోలు చేసేందుకు ప్రజలు పెద్దఎత్తున పట్టణానికి తరలిరావడంతో ప్రధాన రహదారులు, దుకాణాలు కిక్కిరిసిపోయాయి. రాఖీలకు భారీగా డిమాండ్ ఏర్పడటంతో వ్యాపారులు కూడా సందడిగా వ్యాపారాలు కొనసాగించారు.రాఖీ పండుగ సందర్భంగా అక్కాచెల్లెళ్లు, సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు సొంత గ్రామాలకు పయనమయ్యారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారు సైతం ప్రత్యేకంగా స్వగ్రామాలకు చేరుకొని సోదరులకు రాఖీ కట్టి వారి ఆప్యాయతను చాటుకున్నారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, అనురాగం, ఆత్మీయతకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తోంది.పట్టణంలోని రాఖీ దుకాణాల్లో వివిధ రకాల డిజైన్లు, రంగురంగుల రాఖీలు అందుబాటులో ఉండటంతో యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో కొనుగోలు చేశారు. పండుగ సందర్భంగా ప్రజల రాకపోకలు పెరగడంతో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ రద్దీ నెలకొంది. మరోవైపు పండుగ కొనుగోళ్లతో వ్యాపారులకు మంచి గిరాకీ ఏర్పడి వ్యాపారం జోరుగా సాగింది.

# “ఫీజుల బకాయిలు -- బీజేపీ లడాయి”

### ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి -- బీజేవైఎం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన

**నిజామాబాదు ఆగష్టు 27 (మీడియా టుడే ప్రతినిధి):**



బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్మూర్ పట్టణ కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు చెందిన వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థుల చదువుకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.14,000 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో “ఫీజుల బకాయిలు -- బీజేపీ లడాయి”అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందని తెలిపారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రెండు రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారని అన్నారు.అయినప్పటికీ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా, నిరాహార దీక్షను, విద్యార్థుల ఆందోళనలను ఏమాత్రం పట్టించుకోకుండా మొండి వైఖరి అవలంబించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలోని అనేక మంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, స్కాలర్‌షిప్‌లు అందకపోవడంతో వారి చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని వంశీ గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకు బీజేవైఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మందుల బాలు,జిల్లా సెక్రటరీ పుల్కం వేణు బీజేవైఎం ఆర్మూర్ మండల అధ్యక్షుడు ఉదయ్ గౌడ్ బీజేవైఎం నాయకులు కలిగోట్ ప్రశాంత్, భారత్, నిఖిల్ , విక్రమ్, వంశీ, శ్రీకాంత్,

# నిజామాబాద్ నారాయణ స్కూల్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 27...**
నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ నారాయణ స్కూల్ బ్రాంచ్ లో గురువారం రక్షాబంధన్ పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమక్షంలో ఎంతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ వేడుకలకు నారాయణ స్కూల్ ఎజిఎం సూర్యవంశీ శివాజీ ప్రత్యేకంగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఎజిఎం సూర్యవంశీ శివాజీ ముఖ్య అతిథి ఎస్ఐ షరీఫ్ ని సాదరంగా స్వాగతించి విద్యార్థులతో కలిసి రక్షాబంధన్ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ముఖ్య అతిథి ఎస్ఐ షరీఫ్ తో పాటు ఎజిఎం శివాజీకి రాఖీలు కట్టి తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు.ఎజిఎం సూర్యవంశీ శివాజీ మాట్లాడుతూ... రక్షాబంధన్ కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాదని,ఇది ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, రక్షణ మరియు సోదరభావానికి ప్రతీక అని అన్నారు. పండుగలు విద్యార్థుల్లో మానవీయ విలువలను పెంపొందించడంతో పాటు, భిన్నత్వంలో ఏకత్వం అనే గొప్ప సందేశాన్ని అందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ షరీఫ్ హాజరై మతాలకు అతీతంగా విద్యార్థులతో కలిసి రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. పిల్లలతో కలిసి రాఖీలు కట్టించుకుని, వారితో ఆనందాన్ని పంచుకున్నారు. ప్రేమ,సోదరభావం, మానవత్వమే అన్ని పండుగల అసలైన సందేశమని చాటిచెప్పారు.పాఠశాల ప్రిన్సిపాల్ జి.చందన మాట్లాడుతూ... విద్యార్థులకు పండుగల ప్రాముఖ్యతతో పాటు వాటి వెనుక ఉన్న మానవీయ విలువలను తెలియజేయడం ఎంతో అవసరమని అన్నారు.ప్రతి పండుగ విద్యార్థుల్లో ప్రేమ, ఐక్యత,గౌరవం మరియు సామాజిక బాధ్యతను పెంపొందించాలరు.ఆకాంక్షించారు.రంగురంగుల రాఖీలు, విద్యార్థుల చిరునవ్వులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.రాఖీ ఒక దారం కాదు, ప్రేమను, బాధ్యతను, అనుబంధాన్ని కలిపే బంధం"అనే సందేశంతో నిర్వహించిన ఈ వేడుక విద్యార్థులకు మరపురాని అనుభూతిని అందించింది.ఈ కార్యక్రమంలో ఎజిఎం సూర్యవంశీ శివాజీ,ఎస్ఐ షరీఫ్,ప్రిన్సిపాల్ జి.చందన, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యకలాపాలపై బోధన్ కమిషనర్ ఆధ్వర్యంలో వార్డు సభ

**మీడియా టుడే : బోధన్ : ( ఆగస్టు 27): నిజామాబాద్ జిల్లా;**
బోధన్ పట్టణ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ , ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెంజల్‌బేస్ పరిధిలోని బీటీ నగర్, ఉద్మీర్‌గల్లీ పోలింగ్ కేంద్రాల పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ) కార్యకలాపాలపై వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్లు, వార్డు అధికారులు, వార్డు కమిటీ సభ్యులు పాల్గొని స్థానిక ఓటర్లతో మాట్లాడి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఎస్ఐఆర్ విచారణకు హాజరయ్యే సమయంలో ఓటర్లు తమ వద్ద ఉన్న చెల్లుబాటు అయ్యే ఆధార పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని కమిషనర్ జాదవ్ కృష్ణ సూచించారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను సరిచూసు కోవాలని తెలిపారు. మృతిచెందిన వ్యక్తుల పేర్ల తొలగింపు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారిన ఓటర్ల వివరాల సవరణ, ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓట్లు నమోదై ఉంటే వాటి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ఓటర్ల జాబితాలో అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించి ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే విచారణకు అర్హత కలిగిన ఓటర్లు అవసరమైన పత్రాలతో హాజరై తమ వివరాలను ధ్రువీకరించుకోవాలని అధికారులు సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పులులేకుండా ఉండేందుకు ప్రజలు తమ వంతు



సహకారం అందించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వార్డు కమిటీ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది, అధికారులు , తదితరులు పాల్గొన్నారు, యు

# ఉద్యోగుల సమరభేరి

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దాకా

## పోరాటం ఆపేది లేదు - టిజిఇజెఏసి..

**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 27**
జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టి జి ఈ జె ఎ సి రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాస్ రావు గార్ల సూచనల మేరకు టి జి ఇ జె ఎ సి జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు గార్ల ఆధ్వర్యం లో ఈరోజు మహాధర్న నిర్వహించడం జరిగింది. ఆ మహాధర్న కార్యక్రమం లో సమస్త జెఏసి నాయకులు సభ్యులు అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని వారి సమస్యలపై మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలైన సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయుట, పిఆర్సి అమలు, ఆరు పెండింగ్ డిఏలు విడుదల, పెండింగ్ బిల్లుల విడుదల, ఉద్యోగుల ఆరోగ్య పథకం పటిష్టంగా అమలు మరియు శాఖల వారీగా 64 సమస్యల పరిష్కారం వంటి ప్రధాన అంశాల మీద ఈరోజు జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో నాయకులు, ఉద్యోగులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీలు ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టి ఆ మేనిఫెస్టో ని ఇంతవరకు ప్రభుత్వం అమలు చేయకపోవడం చాలా శోచనీయమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి కి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు ప్రకటించకపోవడం దాని అమలు చేయకపోవడం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుందని తెలిపారు. అదే విధంగా ఏ రాష్ట్రంలో కూడా 6 డిఏ లు పెండింగ్లో లేవు కానీ మన రాష్ట్రంలో ఉండడం దురదృష్టకరమైన విషయమని వెంటనే వాటిని ప్రకటించాలని కోరారు. పదివేల కోట్ల పెండింగ్ బిల్లులు ఉండడం వల్ల పెన్షనర్ అవస్థలు ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉందని వాళ్ళు ప్రభుత్వంలో భాగస్వామ్యమని ఇన్ని సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేశారని ఆ సేవను గుర్తించి వెంటనే పదివేల కోట్ల ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి ఆ హామీని అమలు చేయక ఆ మేనిఫెస్టో ను అవమానపరుస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు వారి పెండింగ్ డిమాండ్లను పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. తదుపరి జిల్లా కలెక్టర్ గారికి ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందించారు. ఈ మహా ధర్నా లో టీజీ జెఏసి కో చైర్మన్లు ఎండి. వకీల్, ఊకంటి అమరేందర్ రెడ్డి, బోయినపల్లి ఆనంద రావు, భైరం హరికిరణ్, తుంగూరి సురేష్, హరి అశోక్ కుమార్, కారబూజ రవీందర్, రవీందర్ రెడ్డి, గవర్దన్, గంగారాజం, అత్తినేని శ్రీనివాస్, యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, శివరామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ రెడ్డి, బోగ రమేష్, రాంచంద్రం, కొలిచాల రవీందర్, వేల్పుల స్వామి, నునవత్ రాజు, ఎంపీడీవో రమాదేవి, ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి, మహమూద్, సాహెద్ బాబు, రవి చంద్ర, రవీందర్, రవి కుమార్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, హన్మంత రెడ్డి, మధుకర్, సునీత్, హరి ప్రసాద్, రాజశేఖర్, శ్రీనివాస్, శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్, గణేష్, రాములు, వంశీదర్ రెడ్డి, సంతోష్, మమత, శైలజ, శ్రావణి, విజయలక్ష్మి, శ్రీలత, దివ్య, రుక్మిణి, పద్మావతి, ముజాహిద్ ఖాన్, ఆనంద్, రాజ్ కుమార్, వెంకట రమణ, రవి, గంగా జామున, సురేఖ, నాల్గవ తరగతి ఉద్యోగుల అధ్యక్షురాలు అరుణ, నారాయణ, సతీష్, సృజన, విజయ, భవాని, శేఖర్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనిధి, మధుకర్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు

# ముందస్తు రక్షాబంధన్ వేడుకలు







రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 27:
**రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా పలు పాఠశాలల్లో గురువారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని ప్రగతి, విశ్వశాంతి, కృష్ణవేణి, మండలంలోని భూపతిపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకొని సోదరసోదరీ భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రక్షాబంధన్ పండుగ విశిష్టత, అన్నాచెల్లెళ్ల అనుబంధం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బాలె శేఖర్, మచ్చ గంగాధర్, వేణు గోపాల్, వెంకట రమణి తదితరులు పాల్గొన్నారు.**

# విద్యాభారతి పాఠశాలలో ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



**కుబీర్, ఆగస్టు 27 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
కుబీర్ మండలంలోని పల్సి గ్రామంలో ఉన్న విద్యాభారతి పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ పండుగ ప్రాధాన్యతను చాటిచెప్పారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పురంశెట్టి లింగయ్య మాట్లాడుతూ, "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా" అనే సూక్తిని ప్రస్తావిస్తూ ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు. స్త్రీలకు గౌరవం ఇవ్వడంతో పాటు సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణ భావాలను రక్షాబంధన్ పండుగ తెలియజేస్తుందని పేర్కొన్నారు.మన సంప్రదాయంలో ప్రతి శుభకార్యంలో ధరించే కంకణం ఒక వ్యక్తి తన లక్ష్యాన్ని చేరుకునే వరకు కంకణబద్ధుడై ఉండటానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. రాఖీ పండుగ ద్వారా విద్యార్థుల్లో సోదరభావం, ఐక్యత, పరస్పర గౌరవం, దేశభక్తి వంటి విలువలను పెంపొందించవచ్చని అన్నారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు "నేను నీకు రక్ష.. నీవు నాకు రక్ష.. మనిద్దరం దేశానికి రక్ష" అనే సందేశంతో ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. విద్యార్థులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోతన్న, లక్ష్మి, మధుసూదన్, గౌర, సాయినాథ్, రాజు, దేవకి, సరస్వతి, సరోజన, కవిత, నేహా, పద్మ, గంగవేణి, శృతిక, లక్ష్మి, గంగామణి, భువనేశ్వరి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబానికి మున్సిపల్ సిబ్బంది ఆర్థిక చేయూత



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 27:**
రాయికల్ మున్సిపాలిటీలో ఫిట్టర్‌గా విధులు నిర్వహించిన గుమ్ముల భీమయ్య ఇటీవల మృతి చెందారు. భీమయ్య కుటుంబానికి తమ వంతుగా మున్సిపల్ సిబ్బంది అందరూ కలిసి గురువారం 16,500 రుపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది మాట్లాడుతూ భీమయ్య మున్సిపాలిటీలో తన విధులను నిబద్ధతతో నిర్వహించారని, ఆయన సేవలను ఎప్పటికీ గుర్తు చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మనోహర్ గౌడ్, వెంకటి, కునారపు భూమేష్, ప్రసాద్, హరీష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగను అరెస్టు చేసిన జగిత్యాల పోలీసులు

**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 27**



జగిత్యాల పట్టణంలోని ఇస్లాంపూర కు చెందిన తభుస్సం ఇంట్లో ఈనెల 20వ తేదీన అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి దొంగతనం చేసి నగదు మరియు బంగారం ఎత్తుకెళ్లారని ఆమె ఫిర్యాదు చేసింది..బాధితురాలి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఈరోజు జగిత్యాల పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అనుమానాస్పదంగా కరీంనగర్ రోడ్ లో తిరుగుతున్న మొహమ్మద్ షహీద్ అనే వ్యక్తిని విచారించగా దొంగతనానికి తానే పాల్పడినట్లు ఒప్పుకున్నాడు.. దాంతో అతని అరెస్టు చేసిన పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి నిందితుని నుండి 90 వేల రూపాయల నగదు మరియు 2.5 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకొని వాటిని పంచుల సమక్షంలో సీజ్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ తెలియజేశారు..ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ జీవన్, చంద్రశేఖర్లను అభినందించారు

# వృక్షబంధన కార్యక్రమం



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 27:**
రాయికల్ మండలం ఉప్పుమడుగు కేజీబీవీ పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ లో బాగంగా గురువారం విద్యార్థినిలకు మొక్కల యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ మదర్ ట్రీని ఏర్పాటు చేయడం జరిగింది. రక్షాబంధన్ సందర్భంగా మొక్కల ఆకులు, పువ్వులతో రాఖీలు తయారు చేసి చెట్లకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 27:**




ఓటర్ల జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. రాయికల్ పట్టణంలో సర్ ముసాయిదా వార్డు సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వార్డుసభల ద్వారా ఓటర్ల జాబితా వివరాలను ప్రజలకు చదివి వినిపించి, పారదర్శకంగా పరిశీలన చేపడుతున్నామని...ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన, మరణించిన ఓటర్ల వివరాలను సంబంధిత ఆధారాలతో నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం జాబితా నుంచి తొలగించే ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ వివరాలపై ప్రజల నుంచి అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నామని...నోటీసులు అందుకున్న వారు అందులో పేర్కొన్న గడువులోగా అవసరమైన ఆధారాలను సంబంధిత బిఎల్ఓలకు సమర్పించాలని సూచించారు. సభల ముఖ్య ఉద్దేశం తొలగించబోయే ఓట్ల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేసి, వారికి అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం కల్పించడం, తద్వారా ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కటకం రవి, కమిషనర్ మనోహర్ గౌడ్, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

**రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**
మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే, ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లలను పుట్టనిద్దాం

**చదవనిద్దాం.. ఎదగనిద్దాం.. కాపాడుకుందాం**

**దుబ్బ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు**



**నిజామాబాదు ఆగష్టు 27 (మీడియా టుడే ప్రతినిధి):**
నిజామాబాద్ జిల్లా ఎస్ఎఫ్ఐ, భారత విద్యార్థి ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక దుబ్బ పాఠశాలలో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం, కాపాడుకుందాం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా రాఖీ వేడుకలను నిర్వహిస్తూ సమాజంలో సోదరభావం, సమానత్వం పెంపొందించాలని సూచించారు. మహిళలను సమానత్వ దృక్పథంతో గౌరవించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2.20 లక్షల విలువైన గుట్కా ప్యాకెట్ల పట్టివేత

**వరంగల్ జిల్లా, ఆగస్టు 27, (మీడియా టుడే):**
వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని నవదుర్గ ఎంటర్ ప్రైజెస్ లో గురువారం నర్సంపేట పోలీసుల దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 2 లక్షల 20 వేల విలువ గల ప్రభుత్వ నిషేదిత గుట్కా, అంబర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమాని పరమార్ పూరన్ సింగ్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## స్నేహ సొసైటీలో ఘనంగా రాఖీ పండుగ




**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్టు 27**
సోదర భావం ఉట్టిపడే విధంగా స్నేహ సొసైటీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పండుగను గురువారం నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ లొ రాఖీ పండగ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య,కేదాసి మోహన్ రాష్ట అధ్యక్షులు ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు గా నూతనంగా ఎన్నికైన మల్ల మరి సుధాకర్ ఆధ్వర్యంలో స్నేహ సొసైటీ లో విద్యార్థులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మల్లమారి సుధాకర్ మాట్లాడుతూ... సోదర, సోదరీమణుల ఆప్యాయత కలయికల ఆత్మీయ బంధానికి ఈ రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు. స్నేహ సొసైటీలో దివ్యాంగులు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తొలిసారిగా దివ్యాంగుల మధ్య రాఖీ పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ రాఖీ పండుగ కార్యక్రమానికి 17వ డివిజన్ కార్పొరేటర్ మమత శివ ముఖ్య అధితిధిగా హాజరై పిల్లలకు రాఖి కట్టి,హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్యా, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు సిలుమల పోసాని జిల్లా అధ్యక్షురాలు వసంత భాగ్య దేవేందర్,ఇందిరా గిరిబాబు, మోహన్, రాహుల్, స్నేహ సొసైటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ వేడుకల్లో ట్రాఫిక్ నిబంధనలపై నేతాజీ డిగ్రీ కళాశాలలో అవగాహన

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే, ఆగస్టు 27**




సిరిసిల్ల ట్రాఫిక్ పోలీసులు నేతాజీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో విద్యార్థులతో కలిసి , రహదారి భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ట్రాఫిక్ ఆర్ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగించడం, వేగంగా మరియు రాంగ్ రూట్ లో వాహనాలు నడపకపోవడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకపోవడం, మైనర్ డ్రైవింగ్ చేయకపోవడం , మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు తమ కుటుంబ సభ్యుల భద్రతను కూడా కాపాడుకోవచ్చని సూచించారురక్షాబంధన్ సందర్భంగా సోదర--సోదరీమణుల అనుబంధంతో పాటు రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అక్కచెల్లెళ్ళు రక్ష బంధన్ సందర్భంగా అన్నతమ్ముళ్లకు హెల్మెట్ బహుమతి ఇచ్చి వాహనం నడిపే సమయల్లో హెల్మెట్ ధరించేలా చూడాలని పిలుపునిచ్చారు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులపై చేసిన ఆరోపణ ఖండిస్తున్నాం

**నడిగూడెం, ఆగస్టు 27(మీడియా టుడే)-:**




మాజీ ఎమ్మెల్యేమల్లయ్య యాదవ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు పద్మావతిపై చేసిన నిరాధారమైన ఆరోపణలను ఖండిస్తున్నాం అవినీతికి కేరాఫ్ అడ్రస్ నీది మరి నువ్వు మంత్రిగారిపై ఎమ్మెల్యే పద్మావతి పై నీవు జీవించి ఉన్నంత సేపు కూడా అవినీతిని నిరూపించలేవు అని సాగర్ నీళ్ల గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు అని మరోసారి వారిపై ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్పాల్సి ఉంటుందనిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి అన్నారు ఈ కార్యక్రమంలోమాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు కాసాని శివ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

# పాత కక్షల నేపథ్యంలో యువకుడి మృతి

**ఘటనపై కేసు నమోదు.. దర్యాప్తు కొనసాగిస్తున్న పోలీసులు**



**మణుగూరు,ఆగస్టు 27(మీడియా టుడే):**
పాత గొడవల నేపథ్యంలో ఓ యువకుడిపై కొంతమంది వ్యక్తులు దాడి చేయగా తీవ్రంగా గాయపడిన అతడు మృతి చెందిన ఘటన గురువారం మణుగూరులో చోటుచేసుకుంది. ఈ ఘటనతో పట్టణంలో కలకలం నెలకొంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సింహాద్రి శివకుమార్ అలియాస్ శివ (28) హైదరాబాద్‌లో ఇంటీరియర్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. సుందరయ్యనగర్‌కు చెందిన సతీష్‌తో గతంలో శివకు వివాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో రమాకాంత్ అలియాస్ రమ్మీ అలియాస్ జెట్టి మరియు అతని అనుచరులు శివను మణుగూరుకు వస్తే చంపేస్తామని ఫోన్ ద్వారా బెదిరించినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో గురువారం ఉదయం సుమారు 7 గంటలకు శివ హైదరాబాద్ నుంచి మణుగూరుకు వచ్చాడు. అనంతరం రమాకాంత్ ఫోన్ చేసి నేతాజీ గ్రౌండ్‌కు రావాలని శివను కోరినట్లు పోలీసులు తెలిపారు. దీంతో శివ తన ఇంటి సమీపంలో ఉన్న ఉదయ్‌కుమార్‌తో కలిసి నేతాజీ గ్రౌండ్‌కు వెళ్లాడు. అక్కడ రమాకాంత్ అలియాస్ జెట్టి, భరత్, సాధిక్, వినయ్, ధినేష్, జంపయ్య, ప్రసాద్ తదితరులు శివపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. శివను కాపాడేందుకు ప్రయత్నించిన ఉదయ్‌కుమార్‌పై కూడా దాడి చేసినట్లు పేర్కొన్నారు. దాడిలో తీవ్రంగా గాయపడిన శివను కుటుంబ సభ్యులు మధ్యాహ్నం సుమారు 12.30 గంటలకు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై మణుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాడికి దారితీసిన కారణాలు, ఘటనలో పాల్గొన్న వారి పాత్రపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసు దర్యాప్తు పూర్తయిన అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# విగ్రహ ప్రతిష్ఠాపనల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రత్యేక పూజలు

**అమీన్పూర్‌లో మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం**



**అమీన్పూర్,ఆగస్టు 27(మీడియా టుడే):**
అమీన్పూర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి ఆయన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాధవపురి హిల్స్, పీజేఆర్ ఎంక్లేవ్ కాలనీలో నిర్వహించిన బ్రహ్మసూత్ర మరకత శివలింగం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం చక్రపురి కాలనీలోని శ్రీశ్రీశ్రీ ముద్దల ఈశ్వర ఆలయంలో శివలింగం ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, ప్రశాంతత, సత్సంకల్పాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి, నూతన దేవాలయాల నిర్మాణానికి తన వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే జీఎంఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, గోపాల్, కృష్ణ, మహాదేవ్ రెడ్డి, బిజిలి రాజు, రాములు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ సంప్రదాయాలతో ఘనంగా బుద్ధమూర్తి ప్రతిష్ఠాపన

**- బుద్ధుని మార్గదర్శకాలను అనుసరించి నిజాయితీగా జీవించాలి: భంతే బోధి దమ్మో**

**- సమతా సైనిక్ దళ్ వారితో గౌరవ వందనం స్వీకరించిన భంతే బోధి దమ్మో**

**- బుద్ధ మూర్తికి ప్రత్యేకంగా పూజలు చేసిన ఎస్సై బిట్ల పెర్సిస్.**




**ముధోల్ ఆగస్టు 27 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
ముధోల్ మండలం రాంటెక్ గ్రామంలోని విక్రమశీల బుద్ధ విహార్‌లో గురువారం బుద్ధమూర్తి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భంతే బోధి దమ్మో చేతుల మీదుగా బుద్ధమూర్తిని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో బౌద్ధ ప్రజలు, (ఉపాసకులు, ఉపాసికలు) భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులు, సమతా సైనిక్ దళ్ సభ్యులు, గ్రామ బౌద్ధ ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యారు. బుద్ధమూర్తిని ఆటో స్టాండ్ నుంచి విక్రమశీల బుద్ధ విహార్ వరకు ప్రత్యేక వాహనంపై ఊరేగింపుగా తీసుకెళ్లారు. వాహనం వెనుక భంతే బోధి దమ్మో నడుస్తుండగా, మహిళలు (ఉపాసికలు) భంతే పాదాలపై పుష్పాలు చల్లుతూ బుద్ధ వందనాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో ర్యాలీలో పాల్గొన్నారు. బుద్ధుని బోధనలు, ధమ్మ సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యక్రమం సాగింది. కార్యక్రమానికి ముందుగా భంతే బోధి దమ్మో పంచ రంగ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ్ వాగ్మారే, భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులు రామ్‌చందర్ కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నీలి జెండాను ఆవిష్కరించారు. సమతా సైనిక్ దళ్ వారితో గౌరవంగా జై భీమ్ అంటూ వందనాలు తీస్తున్నారు. తదుపరి బౌద్ధ సంప్రదాయాల ప్రకారం అందరూ కలిసి బుద్ధ వందనాలు చేశారు. బుద్ధుని బోధనలు, ధమ్మ సిద్ధాంతాలను స్మరించుకుంటూ శాంతి, సమానత్వం, మానవతా విలువలను పాటించాలని ప్రతిజ్ఞ చేశారు. విక్రమ్ శీల బుద్ధ విహార్‌లో ప్రతిరోజూ బుద్ధ వందనలు నిర్వహిస్తూ బుద్ధుని సిద్ధాంతాలను ప్రజలు ఆచరణలో పెట్టాలని భంతే బోధి దమ్మో సూచించారు. ఈ సందర్భంగా భంతే బోధి దమ్మో మాట్లాడుతూ రాంటెక్ గ్రామంలోని విక్రమ శీల బుద్ధ విహార్‌కు బుద్ధమూర్తి రావడం సంతోషకరమైన విషయమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ బుద్ధ విహార్‌కు వచ్చి బుద్ధ వందనలు చేయాలని, బుద్ధుడు చూపిన మార్గాన్ని అనుసరించాలని కోరారు. జీవితంలో నిజాయితీగా ఉండాలని, ఎవరికీ మోసం చేయకుండా జీవించాలని, ఎలాంటి జీవహింసకు పాల్పడకుండా కరుణ, మైత్రి, సమానత్వ భావాలతో ముందుకు సాగాలని సూచించారు. బుద్ధుని ధమ్మాన్ని ముందుగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బుద్ధుని ఆలోచనలు సమాజంలో శాంతి, సోదరభావం, సమానత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని భంతే బోధి దమ్మో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్ బుద్ధమూర్తికి పుష్పాలు సమర్పించి బుద్ధ వందనలు చేశారు. భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన బౌద్ధ ప్రజలు, ఉపాసకులు, ఉపాసికలు, సమతా సైనిక్ దళ్ సభ్యులు, రాంటెక్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సాగిన బుద్ధమూర్తి ప్రతిష్ఠాపన కార్యక్రమం అనంతరం బుద్ధ విహార్ పరిసరాలు బుద్ధ వందనలతో మార్మోగాయి..

# రాఖీ పండుగ - చెల్లెలే మహాలక్ష్మి

**- అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక**

**ఆడపిల్ల ఉంటేనే రాఖీకి అందం - ఆడపిల్లల విద్య, రక్షణపై ప్రత్యేక కథనం**

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 27: రామన్నపేట,ప్రతినిధి**
అన్నా చెల్లెళ్ల అపురూప బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ ఈ నెలలో ఈరోజు జరుపుకుంటున్నాం. కేవలం దారం కట్టడం మాత్రమే కాదు.ఒక తరం సంస్కృతిని,ఒక కుటుంబ విలువలను కాపాడే గొప్ప పండుగ రాఖీ..రాఖీ చరిత్ర - భారత సంస్కృతిలో విశిష్టత:పురాణాల ప్రకారం.ద్రౌపది శ్రీకృష్ణుడికి రాఖీ కట్టగా,ఆ రాఖీకి కట్టుబడి కురుక్షేత్రంలో ద్రౌపదిని కాపాడాడు కృష్ణుడు. చరిత్రలో రాణి కర్ణావతి హుమాయూన్ చక్రవర్తికి రాఖీ పంపి సహాయం కోరిన ఘటన కూడా రాఖీ గొప్పతనాన్ని చాటుతుంది.రాఖీ అంటే రక్షణ.రాఖీ అంటే ప్రేమ.రాఖీ అంటే బాధ్యత.ఈ తరం రాఖీ - ఆడపిల్ల ప్రత్యేకత: గతంలో రాఖీ అంటే కేవలం రక్షణ కోరడం.కానీ ఈ తరంలో రాఖీకి కొత్త అర్థం వచ్చింది."అన్నా...నన్ను కాపాడు" అని చెల్లి అడగడం లేదు... "అన్నా...నా చదువుకి,నా కలలకి అండగా ఉండు" అని చెబుతోంది.ఆడపిల్ల ఈరోజు అన్ని రంగాల్లో ముందుంది. పైలట్‌గా, కలెక్టర్‌గా,డాక్టర్‌గా, జర్నలిస్ట్‌గా ,రియల్ ఎస్టేట్ లీడర్‌గా...తన కుటుంబాన్ని,తన ఊరిని ప్రపంచానికి పరిచయం చేస్తోంది.అందుకే ఈ రాఖీ పండుగ సందర్భంగా "ఆడపిల్లను కాపాడుకుందాం - అమ్మను పూజిద్దాం"అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. నిజమైన రాఖీ కానుక ఏమిటి?రాఖీ రోజున రూ.500, చీర పెట్టడం మాత్రమే కానుక కాదు.నిపుణులు చెబుతున్న నిజమైన కానుకలు ఇవే చెల్లెలికి ఆస్తిలో సమాన హక్కు కల్పించడం,చెల్లెలి ఉన్నత చదువుకు అండగా నిలవడం,బాల్య వివాహాలను అరికట్టి, ఆడపిల్లలకు 21ఏళ్ల వరకు చదువు చెప్పించడం,ఆడపిల్లలపై వేధింపులపై అన్నగా, సమాజంలో అండగా నిలబడటం రాఖీ ప్రతిజ్ఞ"మా ఇంటి ఆడపిల్లను మహారాణిలా చూసుకుంటాం.మా చెల్లెలి రాఖీకి విలువ ఇచ్చి,ఆమె కలలకు అండగా ఉందాము చిరునవ్వుల కలకల లక్ష్మి.అమ్మను ఆడపిల్లను కాపాడుకుందాం.




Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103